पूर्ण उत्तरदायित्व इन्हीं महानुभावों द्वारा मुझे सौंपा गया था। भारतीय भाषा ज्योति श्रृंखला की पुस्तकों का निर्माण काफी समयपूर्व हो गया था पर यह बहमूल्य सामग्री बरसों तक अंधकार के गर्त में छिपी रही। संस्थान के वर्तमान निदेशक **डॉ. ओंकार नाथ कौल** के प्रयासों से ही ये पुस्तकें प्रकाश किरण देख पाईं। अतः इनके प्रति आभार प्रकट करना मेरा कर्तव्य है।

पुस्तक के रचयिता **डॉ. के. श्रीनिवासाचार्य, डॉ. पी. नागराज** एवं **डॉ. वै. रेड्डि श्यामला** तथा हिन्दी विशेषज्ञ **कुमारी रेखा शर्मा** के अथक प्रयासों के परिणामस्वरूप ही यह कार्य संपन्न हो सका है। इनके प्रति धन्यवाद ज्ञापन केवल एक औपचारिकता ही होगी।

मैं **श्रीमती स्वर्णाली चौधरी** एवं **श्रीमती उमा नागेंद्र** की बहुत आभारी हूँ जिन्होंने इस पुस्तक का डी.टी.पी कार्य संपन्न किया। इस के साथ ही पुस्तक का आवरण तैयार करने के लिए संस्थान के कलाकार **श्री. मनोहर** के प्रति भी अपनी कृतज्ञता प्रकट करती हूँ।

उन सभी छात्रों एवं शिक्षकों के प्रति मैं अग्रिम रूप से अपना आभार अभिव्यक्त करना चाहती हूँ जो इस सामग्री का उपयोग करेंगे एवं इसके विषय में अपने विचार तथा प्रतिक्रियाएँ हम तक पहुँचाएंगे।

बी. श्यामला कुमारी

बी. श्यामला कुमारी
रीडर एवं अनुसंधान अधिकारी

मैसूर
30/10/2000

విషయసూచి

1. మా స్కూలు ఫోటో

సురేశ్! ఇదిగో చూడు, ఇది మా స్కూలు ఫోటో. ఈయన మా తెలుగు ఉపాధ్యాయుడు. పేరు కోదండ రామయ్యగారు. ఈయన గొప్ప పండితుడు. ఆయన హిందీ మేష్టారు. వీళ్ళంతా నా తోటి విద్యార్థులు. వీడు మనోహర్. వీడు నా ఆప్త మిత్రుడు. వీళ్ళ నాన్నగారు గొప్ప చిత్రకారుడు. ఆయన పేరు శ్రీధర్. ఈమె సరిత. సరిత చక్కని నర్తకి. ఆమె పేరు శుభ. శుభ తల్లి నటి, ఆమె నాన్నగారు కూడా నటుడే. వాళ్ళు తమిళులు. వాడు పవన్. వాడు గొప్ప క్రీడాకారుడు. వాడి అన్నకూడా మంచి ఆటగాడే.

మా స్కూలు పేరు శ్రీ రామకృష్ణ పాఠశాల. ఇది రామకృష్ణ ఆశ్రమం వారిది. మా ఊరి ఆశ్రమం పాఠశాల మంచి పాఠశాల.

शब्दार्थ

చూడు	देखो	ఫోటో	फ़ोटो
ఈయన	ये (पुरुष)	ఉపాధ్యాయుడు	अध्यापक
గొప్ప	महान	ఆయన	वे (पुरुष)
పండితుడు	पंडित	మాష్టారు	अध्यापक
వీళ్ళు	ये लोग	వీళ్ళంతా	ये सब लोग
తోటి	सह	విద్యార్థులు	छात्र (बहुवचन)

విద్యార్థి	छात्र	ఆప్తమిత్రుడు	सन्निहित मित्र
వీడి	इस (लड़का या पुरुष) का (के, की)	నాన్నగారు	पिताजी
		చిత్రకారుడు	चित्रकार
		చక్కని	सुंदर
నర్తకి	नर्तकी	ఆమె	वह (स्त्री)
నటి	अभिनेत्री	నటుడు	अभिनेता

अभ्यास

I. पाठ के आधार पर निम्नलिखित प्रश्नों के उत्तर दीजिए।

1. తెలుగు ఉపాధ్యాయుడి పేరు ఏమిటి?
2. నా ఆప్త మిత్రుడు ఎవరు?
3. నర్తకి పేరు ఏమిటి?
4. మంచి ఆటగాడు ఎవరు?
5. గొప్ప చిత్రకారుడు ఎవరు?

II. `क' और `ख' शब्दों को सही प्रकार जोड़िए।

`क'	`ख'
వాడు	మా స్కూలు
వాళ్ళు	నా ఆప్తమిత్రుడు
ఆమె	ఆటగాడు
ఇది	విద్యార్థులు
వీడు	చక్కని నర్తకి

III. नीचे दिए गए शब्दों में से उपयुक्त शब्द चुनकर वाक्य पूरे कीजिए ।

1. వీరు మా - - - - - - -
2. శ్రీరాం మా స్కూలు - - - - - - - కాదు
3. ఈయన మా తెలుగు - - - - - -
4. ఆయన హిందీ - - - - - - - -
5. సరిత చక్కని - - - - - - -

ఉపాధ్యాయుడు	పెద్ద	అన్న	మేష్టారు
విద్యార్థి	పదార్థం	నర్తకి	స్నేహితులే

IV. तेलुगु में अनुवाद कीजिए।

मेरा नाम पाण्डे है। यह मेरी पुस्तक है। इसका नाम तेलुगु किरण है। तेलुगु एक सुन्दर भाषा है। तेलुगु गीत बहुत मधुर हैं। तेलुगु आन्ध्र प्रदेश की भाषा है।

V. आप के एक मित्र के बारे में पाँच वाक्य तेलुगु में लिखिए।

2. తిరుపతి పుణ్యక్షేత్రం

తిరుపతి చాలా పెద్ద పుణ్యక్షేత్రం. ఇది చాలా పెద్ద యాత్రాస్థలం. ఈ క్షేత్రం చాలా పాతది. ఇక్కడ దేవుడు శ్రీవేంకటేశ్వర స్వామి. ఈయన మరోపేరు బాలాజీ. ఆయనే ఇక్కడ ప్రధాన ఆకర్షణ. ఇవి ఏడుకొండలు. ఈ కొండపేరు తిరుమల. ఇదే ఆయన నివాసం. ఇది ఆయన ఆలయం. ఇవి బంగారు గోపురాలు. ఇది పుష్కరిణి. అంటే పవిత్ర సరస్సు. ఇది ఈ ఆలయ ప్రాంగణం. ఈ ప్రాంగణం చాలా పెద్దది. ఈ నిర్మాణాలు చాలా పాతవి. ఈ నిర్మాణాలు ఈ మధ్యవి. ఈ శిల్పాలు చక్కనివి. అదిగో ఆ విగ్రహాలు చూడండి. ఈయన శ్రీ కృష్ణదేవరాయలు. ఈయన చాలా గొప్పవాడు. గొప్ప చక్రవర్తి. గొప్ప కవి. గొప్ప భక్తుడు కూడా. వీళ్ళు ఆయిన భార్యలు. ఈ విగ్రహం పెద్ద భార్యది. ఈమె పేరు తిరుమలాంబ. ఆ విగ్రహం ఆయన చిన్న భార్యది. ఆమె పేరు చిన్నాదేవి. శ్రీ కృష్ణదేవరాయలు ఈ ప్రాంగణం నిర్మాత. ఈ కీర్తి ఆయనది.

शब्दार्थ

యాత్రాస్థలం	यात्रास्थान	దేవుడు	देवता (भगवान)
ప్రధాన	प्रधान	ఆకర్షణ	आकर्षण
ఏడుకొండలు	सात पहाड़	కొండ	पहाड़

ఇదే	यही	నివాసం	निवास
ఆలయం	मंदिर	గోపురాలు	गोपुरें
పుష్కరిణి	पुष्करिणी	పవిత్ర	पवित्र
ఆలయ	मंदिर का	సరస్సు	सरोवर
ప్రాంగణం	आंगन (प्रांगण)	ప్రాంగణం	आंगन (प्रांगण)
నిర్మాణం	निर्माण	ఈ మధ్యవి	अर्वाचीन
శిల్పం	शिल्प	విగ్రహం	मूर्ति
చక్రవర్తి	सम्राट	కవి	कवि
భక్తుడు	भक्त	భార్య	पत्नी
నిర్మాత	निर्माता	కీర్తి	कीर्ति, ख्याति

अभ्यास

I. **पाठ के आधार पर निम्नलिखित प्रश्नों के उत्तर दीजिए।**

1. పెద్ద పుణ్యక్షేత్రం ఏది?
2. తిరుమల ఎవరి నివాసం?
3. ఈ ప్రాంగణ నిర్మాత ఎవరు?
4. పుష్కరిణి అంటే ఏమిటి?
5. ఇక్కడి విగ్రహాలు ఏవేవి?

II. **पाठ के आधार पर निम्नलिखित कथनों में से सही कथन चुनकर लिखिए।**

1. బాలాజీ ఇక్కడి ప్రధాన ఆకర్షణ.

2. పుష్కరిణి కొండ.
3. శ్రీ వెంకటేశ్వర స్వామి మరో పేరు శ్రీ కృష్ణదేవరాయలు.
4. శ్రీ కృష్ణదేవరాయలు ఈ ప్రాంగణం నిర్మాత.
5. చిన్నాదేవి శ్రీ కృష్ణదేవరాయల పెద్ద భార్య.

III. क' और `ख' शब्दों को सही प्रकार जोड़िए ।

`क'	`ख'
పుష్కరిణి	తిరుమల
విగ్రహం	గోపురం
గొప్ప	శిల్పం
పుణ్య క్షేత్రం	సరస్సు
ఆలయం	కీర్తి

IV. तेलुगु में अनुवाद कीजिए ।

यहाँ सरस्वती देवी का मंदिर है। यह बहुत पुराना मंदिर है। यह पूरे पाँच सौ वर्ष पुराना है। यह मंदिर हमारे गाँव का सब से बड़ा मंदिर भी है। यहाँ की मूर्ति बहुत सुन्दर है। देवीजी के मुख कमल पर अपूर्व तेज है।

V. नीचे दिए गए शब्दों का प्रयोग करके ४-५ वाक्य बनाइए ।

అది	పాత	కొత్త	గొడవ	నిద్ర
దుస్తులు	పుస్తకాలు	అవి	చెయ్యకు	పోనా
అమ్మో	నవీన్	ఇవి	తిరుమల	

3. అమ్మాయి ఉత్తరం

గుంటూరు

23-9-2000

నాన్నగారూ, అమ్మా!

నమస్కారాలు.

ఇక్కడ మేము క్షేమం. అక్కడ మీరంతా క్షేమమే కదా! ఇక్కడ నాకు అంతా హాయిగా ఉన్నది. మా అత్తగారు మా మామగారు చాలా మంచివారు. మా మరిదికి కూడా నేనంటే చాలా గౌరవం. మా ఆడపడుచుకు నేనంటే చాలా ప్రేమ. మా వారు చాలా గంభీరమైన మనిషి. పిల్లలు ఇద్దరికీ ఆయన అంటే ఎంతో భక్తి, ఎంతో గౌరవం.

నాకు మొక్కలూ, చెట్లూ అంటే చాలా ప్రాణం కదా! ఇక్కడ మా అత్తగారు వాళ్ళకు పది ఎకరాల పళ్ళ తోట ఉన్నది. ఆ తోటలో ఎన్నో కొబ్బరి చెట్లూ తాటి చెట్లూ ఉన్నాయి. ఇక్కడ పెరడు కూడా పెద్దది. నాలుగు జామ చెట్లూ, మూడు దానిమ్మ చెట్లూ, ఐదు నేరేడు చెట్లూ ఇక్కడ ఉన్నాయి. ఇంక నా ఆనందానికి హద్దు ఏం ఉన్నది? ఆవులూ, దూడలూ, బర్రెలూ, ఇక్కడ పాడి పశువులే. రోజంతా పని. తీరికే లేదు. నాకు ఇదే సంతోషంగా ఉన్నది. ప్రస్తుతం ఇక్కడ ఎండలు లేవు. అక్కడ ఎలా

ఉన్నది? చెల్లాయి ఎలా ఉన్నది. చెల్లాయీ! నీకు పిల్లులు అంటే ఇష్టం కదా! ఇక్కడ ఒక పిల్లి ఉన్నది సెలవులలో గుంటూరుకి రా. అక్కడి సంగతులు రాయండి. మీ ఆరోగ్యం జాగ్రత్త! ఇక్కడ ఇంతే సంగతులు. నమస్కారాలతో.

ఇట్లు
మీ అమ్మాయి,
సువర్ణ

చిరునామా:-
శ్రీ ఎం. వి. సుబ్బారావుగారు,
20, సచివాలయ నగర్, వనస్థలిపురం,
హైదరాబాదు.

शब्दार्थ

క్షేమం	ठीक है	క్షేమమే	ठीक है (क्या?)
మామగారు	ससुर जी, मामा जी	మరిది	देवर
		నేనంటే	मैं तो
గౌరవం	गौरव	ఆడపడుచు	ननद
ప్రేమ	प्यार, प्रेम	గంభీరమైన	गंभीर
మనిషి	व्यक्ति	ప్రాణం	जान, जी
పది	दस	ఎకరాలు	बीघा
పళ్ళతోట	फलों का बगीचा	ఎన్నో	बहुत से
		కొబ్బరి చెట్లు	नारियल के पेड़

తాటి చెట్టు	ताड़ के पेड़	నాలుగు	चार
దానిమ్మ చెట్లు	अनार के पेड़	ఐదు	पाँच
నేరేడు	जामुन	ఆనందం	खुशी, आनंद
ఆనందానికి	खुशीसे/तो	హద్దు	सीमा
ఆవు	गाय	దూడ	बछड़ा
బర్రె	भैंस	పాలు	दूध
పెరుగు	दही	వెన్న	मक्खन
పాడి	पशुपालन,	పశువులు	पशु, जानवर
	पशु-चराना	తీరిక	फुरसत
ఎండలు	धूप	నీకు	तुम को
పిల్లులు	बिल्लियाँ	పిల్లి	बिल्ली
రాయండి	लिखिए	జాగ్రత్త	होशियार

अभ्यास

1. **पाठ के आधार पर निम्नलिखित प्रश्नों के उत्तर दीजिए।**
   1. సువర్ణ అత్తగారు వాళ్ళకు ఎన్ని ఎకరాల పళ్ళతోట ఉన్నది?
   2. తోటలో ఎన్ని జామచెట్లు ఉన్నాయి?
   3. దానిమ్మ చెట్లు ఎన్ని ఉన్నాయి?
   4. ఎన్ని నేరేడు చెట్లు ఉన్నాయి?
   5. సువర్ణా వాళ్ళ తోటలో ఇంకా ఏం ఏం ఉన్నాయి?

II. पाठ के आधार पर निम्नलिखित कथनों में से सही कथन चुनकर लिखिए ।

1. మా ఆడపడుచుకు నేనంటే చాలా ప్రేమ.
2. పిల్లలు ఇద్దరికీ ఆయనంటే చాలా గౌరవం.
3. ఇంక నా ఆనందానికి తోట ఏం ఉన్నది?
4. ఇక్కడ అంతా పాడి తోటలే.
5. సెలవులలో గుంటూరికి రా.

III. `क' और `ख' शब्दों को सही प्रकार जोड़िए।

`क'	`ख'
భక్తి	పశువులు
పాలు	తోట
ఆవులు	పెరుగు
పళ్ళు	దూడలు
పాడి	గౌరవం

IV. तेलुगु में अनुवाद कीजिए।

बागवानी समय काटने का अच्छा तरीका है। यह मन के लिए आनन्द दायक है। यह शरीर के लिए भी अच्छा व्यायाम है। मेरे घर के पिछवाड़े में एक बगीचा है। इसमें कई तरह के फलों के पेड़ और सुन्दर फूल हैं। यहाँ ठण्डी हवा, पेड़ों की छाया और हरियाली हैं।

V. निम्नलिखित शब्दों के प्रयोग करके कुछ वाक्य बनाइए।

కబుర్లు	ఒక్కగానొక్క	నాజూకైన	హాయిగా	పెరడు
భయం	తోట	మంచి	విశాలమైన	సొంత

4. ఆవకాయ ఊరగాయ

తెలుగువాళ్ళకు ఆవకాయ ఇష్టమైన ఊరగాయ. ఇది మామిడి కాయల ఊరగాయ. దాని తయారీ పద్ధతి ఇలా ఉన్నది.

ముందుగా సరి అయిన మామిడి కాయలు ఏరాలి. అంటే మామిడి కాయలు పుల్లగా ఉండాలి. గట్టిగా ఉండాలి. వాటిని శుభ్రంగా కడగాలి. పొడిగా తుడవాలి. కాయల తొడిమల దగ్గర చక్కగా కత్తిరించాలి. టెంకెతో పాటు కాయను ముక్కలు ముక్కలుగా తరగాలి. అంటే చాలా చిన్న ముక్కలూ కాదు. చాలా పెద్ద ముక్కలూ కాదు. అలా తరగాలి. లోపలి జీడి తీసి వేయాలి. అన్ని ముక్కలను ఒక పాత్రతో కొలవాలి.

ముందే ఆవాలు, ఎండు మిరపకాయలు, ఉప్పు బాగా ఆరపెట్టాలి. ఆవాలను మెత్తగా పిండి చేయాలి. అదే ఆవ పిండి. మిరపకాయలను పొడి చేయాలి. అదే కారపు పొడి. ఉప్పును మెత్తగా దంచాలి. ఆవపిండి, కారపు పొడి, మెత్తని ఉప్పు ఒక్కొక్క పాత్ర చొప్పున కొలవాలి. వీటిని ఒకటికి నాలుగు పాత్రల మామిడి ముక్కల . చొప్పున కలపాలి. ఈ మిశ్రమంపై నువ్వుల నూనె పోయాలి. పిండి మామిడి ముక్కలు నూనెతో బాగా తడవాలి. ముక్కలు బాగా ఊరాలి. మూడో రోజున ముక్కలను తిరగ కలపాలి. ఇదే ఆవకాయ ఊరగాయ.

చొప్పున	नापकर, तोलकर	ఒకటికి నాలుగు	एक चतुर्थांश
కలపాలి	मिलाना	మిశ్రమం	मिश्रण
పై	ऊपर	నువ్వుల నూనె	तिल का तेल
పోయాలి	डालना चाहिए	తడవాలి	भिगोना चाहिए
మూడోరోజున	तीसरे दिन	తిరగ	मिलाना
ఊరాలి	भिगोना		

अभ्यास

I. पाठ के आधार पर निम्नलिखित प्रश्नों के उत्तर दीजिए ।

1. ఆవకాయ అంటే ఎవరికి ఇష్టం?
2. మామిడి కాయలను ఎలా తరగాలి?
3. ఏం ఏం ఆరపెట్టాలి?
4. తరిగిన ముక్కలను, పిండ్లను ఏ పాళ్ళలో కలపాలి?
5. వాటిని ఎప్పుడు తిరగ కలపాలి?

II. `क' और `ख' शब्दों को सही प्रकार जोड़िए।

`क'	`ख'
ఆవాలు	నాలుగు
మిరపకాయలు	ఊరగాయ
మామిడికాయ	ఉప్పు
మెత్తని	ఆవపిండి
ఆవకాయ	కారపుపొడి
ఒకటికి	టెంకె

III. तेलुगु में अनुवाद कीजिए ।

मुझे काफी नहीं चाहिए। मुझे दूध चाहिए। आपको (दूध में) शक्कर कितनी चाहिए। थोड़ी सी डाल दो। सर। आपको गरम दूध चाहिए या ठण्डा ? गरम नहीं - ठण्डा चाहिए। अच्छा सर । दूध कैसे है ? क्या भाव है ? एक गिलास ढाई रुपया का। हे भगवान एक दिन में एक रुपया ज्यादा (हो गया) ? दूध ठीक से मिल नहीं रहा है सर ? अच्छा ठीक है। यह लो पैसे। यह लीजिए बाकी के पचास पैसे।

IV. नीचे दिए गए शब्दों में से सही शब्द चुनकर कम से कम पाँच वाक्य बनाइए।

ఇదే	పది	రూపాయలు	ఎలా	తాజావే
పుచ్చకాయ	అలా	వెళ్ళాలి	అన్ని	రెండు
కమ్మగా	రుచి	మూడింటికి	దూరం	ఇష్టం
ఏడు	రూపాయలకు	ఉన్నదో	ఉన్నది	చాలా
పిల్లలకు	పెద్దముక్కలు	ఆవకాయ	పోయాలి	మిశ్రమంపై
ఊరగాయ	కాదు	మంచి	నూనె.	

5. పిల్లల మనసులు

చిన్న పిల్లలకు కథలంటే ఆసక్తి ఎక్కువ. ముఖ్యంగా దేవుళ్ళూ దయ్యాలు, రాక్షసులూ, మంత్రతంత్రాలు, అద్భుతాలూ ఉన్న కథలంటే వాళ్ళకు మరీ మరీ ఇష్టం. పిల్లలవి లేత మనసులు. వాళ్ళకు కల్లా కపటం తెలియదు. వాళ్ళకు అభిమానించడం, నమ్మడం మాత్రమే తెలుసు. ద్వేషించడం, అనుమానించడం తెలియదు.

పిల్లలకు ఆటలూ అల్లరే ఒక లోకం. ఆటలే పిల్లలకు మంచి వ్యాయామం.

అనుకరించడం పిల్లలకు బాగా వచ్చు. కనుక పెద్దలు పిల్లల దగ్గర జాగ్రత్తగా ఉండాలి. పెద్దలు పిల్లలకు ఆదర్శంగా ఉండాలి. వాళ్ళ ముందు పోట్లాడడం అబద్ధాలాడడం చేయకూడదు. పిల్లల మెదడు సందేహాల పుట్ట. పదే పదే ప్రశ్నించడం వాళ్ళకు సహజం. అదే వాళ్ళ జ్ఞానార్జన మార్గం. వాళ్ళ ప్రశ్నలకు ఓర్పుగా సమాధానాలు ఇవ్వాలి. పిల్లలకు శారీరక ఆరోగ్యం, మానసిక వికాసం రెండూ ముఖ్యమే.

शब्दार्थ

కథలు	कहानी	ఆసక్తి	चाहत
ముఖ్యంగా	मुख्य	దేవుళ్ళూ	भगवान, देवता

దయ్యాలు	भूत	రాక్షసులు	राक्षस
మంత్ర తంత్రాలు	मंत्रतंत्र	మరీమరీ	बारबार
లేత మనసులు	कोमल मन	కల్లాకపటం	छलकपट
అనుమానించడం	अनुमान	అభిమానించడం	चाहनेवाले
ఆటలు	खेल	లోకం	दुनिया
వ్యాయామం	व्यायाम, कसरत	అనుకరించడం	अनुकरण करना
కనుక	इसलिए	ఆదర్శంగా	आदर्श
పోట్లాడడం	झगड़ा करना	అబద్ధాలాడడం	झूठ बोलना
చేయకూడదు	(ऐसा) नहीं	మెదడు	दिमाग करना
సందేహాలు	सन्देह		चाहिए
పుట్ట	चींटियोंका घर	సందేహాలపుట్ట	शंक की बाँबी
పదేపదే	बारबार	ప్రశ్నించడం	प्रश्न पूछना
ప్రశ్న	प्रश्न	సహజం	सहज
జ్ఞానం	ज्ञान	ఆర్జన	कमाना
జ్ఞానార్జన	ज्ञान लेना,	మార్గం	मार्ग
	ज्ञानार्जन कर	ఓర్పుగా	सहनशीलता
సమాధానాలు	उत्तर	ఇవ్వాలి	देना चाहिए
శారీరక	शारीरिक	మానసిక	मानसिक
ఆరోగ్యం	आरोग्य	వికాసం	विकास
రెండూ	दोनों	ముఖ్యమే	महत्वपूर्ण

अभ्यास

I. पाठ के आधार पर निम्नलिखित प्रश्नों के उत्तर दीजिए।

1. చిన్న పిల్లలకు ఎలాంటి కథలు ఎక్కువ ఇష్టం?
2. పిల్లల మనసులు ఎలాంటివి?
3. పిల్లల దగ్గర పెద్దలు ఎలా ఉండాలి?
4. పిల్లల జ్ఞానార్జన మార్గం ఏది?
5. పిల్లలకు ఏది ముఖ్యం?

II. `क' और `ख' शब्दों को सही प्रकार जोड़िए।

`क'	`ख'
పెద్దలు పిల్లలకు	పిల్లలకు బాగా వచ్చు.
ఆటలే పిల్లలకు	ప్రశ్నించడం సహజం.
పిల్లలవి	ఆదర్శంగా ఉండాలి.
పిల్లల మెదడు	మంచి వ్యాయామం.
పిల్లలకు పదే పదే	లేత మనసులు.
అనుకరించడం	సందేహాల పుట్ట.

III. तेलुगु में अनुवाद कीजिए।

माफ़ कीजिए, क्या आप यह पता बता सकते हैं ? कौनसा ? ओह ! इसे मैं नहीं जानता लेकिन वहाँ जो हरे रंग का मकान है, वहाँ आप पूछिए। वे शायद जानते हों । अच्छा धन्यवाद ! — नमस्ते जी क्या आप इन्हें जानते हैं ? किसे ? ओह ! वेंकटरंगारावजीको ? हाँ हाँ मैं उन्हें

क्यों नहीं जानता ? वह देखिए, उनका मकान, सामने वाला ही है। लेकिन वे लोग यहाँ नहीं हैं । मद्रास गए हैं, अपने बेटे के यहाँ। ओह ! ऐसी बात है, तब तो मैं फिर कभी आऊँगा।

IV. निम्नलिखित शब्दों का प्रयोग करके कुछ वाक्य बनाइए !

అల్లరే	భలే	లేతమనసులు	అందం
చురుకైన	అభిమానం	నమ్మకం	కల్లాకపటం
అనుకరణ	వ్యాయామం.		

6. వాగ్గేయకారులు

కర్ణాటక సంగీతానికీ తెలుగు భాషకూ అవినాభావ సంబంధం ఉన్నది. కర్ణాటక సంగీతంలో ఎక్కువగా తెలుగు కీర్తనలే ఉన్నాయి. ఈ కీర్తనల రచయితలు గొప్ప వాగ్గేయకారులే కాదు మహా భక్తులు కూడా. అన్నమాచార్యులు, త్యాగరాజు, క్షేత్రయ్య, రామదాసు వీళ్ళలో ప్రముఖులు. అన్నమాచార్యులవి వేలాది సంకీర్తనలు ఉన్నాయి. ఇవన్నీ చాలా లలితమైనవి, మధురమైనవి. శ్రీ వేంకటేశ్వరుని రకరకాలుగా ప్రస్తుతించడమే ఆ సంకీర్తనల ప్రధానోద్దేశ్యం. అన్నమాచార్యుల కీర్తనల అసలు రాగాలు మనకు తెలియవు. మనమే రాగాలు కట్టాలి. ఇప్పుడు చాలా అన్నమాచార్య కీర్తనలకు రాగాలు సిద్ధంగా ఉన్నాయి. త్యాగరాజు గొప్ప రామభక్తుడు. ఆయన కర్ణాటక సంగీత మార్గ నిర్దేశకుడు. త్యాగరాజ కృతులకు ఆయన రాగాలు మనకు తెలుసు. క్షేత్రయ్య పదాలూ, రామదాసు భజనలూ కూడా ఆంధ్రులకు సుపరిచితాలు. ఈ వాగ్గేయకారుల రచనలు భారతీయులందరి వారసత్వ సంపద.

शब्दार्थ

భాష	भाषा	అవినాభావ	रिश्ता न अलग
కీర్తనలు	पद्य, काव्य, गीत	సంబంధం	करना
వాగ్గేయకారులు	गायक	రచయితలు	लेखक, रचयिता

వేలాది	हजारों का	ప్రముఖులు	मुख्य
లలితమైనవి	मृदु, कोमल	ఉద్దేశ్యం	उद्देश्य, लक्ष्य
ప్రస్తుతించడమే	प्रशंसा करना		इरादा
అసలు	असल	రాగాలు	राग, धुन
మనకు	हम को	కట్టాలి	बाँधना चाहिए
నిర్దేశకుడు	निदेशक	పదాలు	पद्य
భజనలు	भजन	సుపరిచితాలు	सुपरिचित, अंतरंग
భారతీయులు	भारत	వారసత్వం	वंशानुगत
సంపద	समृद्धि, धन-संपत्ति		

अभ्यास

I. पाठ के आधार पर निम्नलिखित प्रश्नों के उत्तर दीजिए ।

1. కర్ణాటక సంగీతంలో ఎక్కువగా ఏం ఉన్నాయి?
2. ఈ కీర్తనల రచయితలు ఎవరు?
3. అన్నమాచార్యుల సంకీర్తనలు ఎలాంటివి?
4. కర్ణాటక సంగీత మార్గ నిర్దేశకుడు ఎవరు?
5. ఆంధ్రులకు సుపరిచితాలు ఏవి?

II. `क' और `ख' शब्दों को सही प्रकार जोड़िए।

`क'	`ख'
వాగ్గేయకారులు	సంగీతం
క్షేత్రయ్య	కృతులు

రామదాసు	పదాలు
త్యాగరాజు	మహాభక్తులు
కర్ణాటక	భజనలు

III. तेलुगु में अनुवाद कीजिए ।

हर किसी को रहनेके लिए एक घर चाहिए। लेकिन हर बड़े शहर में मकान की समस्या है। बड़े शहरों में जनसंख्या अधिक है और मकान कम। मैं उत्तर प्रदेश का हूँ । पिछले ही महीने हैदराबाद आया हूँ। मुझे भी एक किराये का मकान चाहिए। मैं विश्वविद्यालय में पढ़ाता हूँ। इसलिए मकान विश्वविद्यालय के पास ही चाहिए। मुझे मकान के लिए कुछ फर्निचर भी चाहिए। मेरे मित्र विश्वनाथ हैदराबाद के ही हैं। उन्हीं से पूछताछ करता हूँ।

IV. किसी महान गायक के बारे में पाँच वाक्यों तेलुगु में लिखिए।

7. విపత్తు

మనిషి శాస్త్ర సాంకేతిక రంగాలలో అతి వేగంగా ముందుకు నడుస్తున్నాడు. సుదూర గ్రహాల మీద అవలీలగా అడుగు పెడుతున్నాడు. విశ్వపులోతులలోని రహస్యాలను ఛేదిస్తున్నాడు. పరమాణువు నుంచి శక్తిని వెలికి తీస్తున్నాడు. ఈ రోజు సుదూర ఘటనలను కూడ తన గదిలోనే మనిషి చూస్తున్నాడు. ప్రసారసాధనాలూ, రవాణా సౌకర్యాలూ దూర దూర ప్రాంతాల వారిని దగ్గర చేస్తున్నాయి.

మానవుడి ఈ విజయాలన్నిటి మధ్యా అతనిని ఇబ్బంది పెడుతున్న సంక్షోభం ఒకటి ఉన్నది. మానవుడి పరిసరాలు నిరంతరంగా కలుషితం అవుతున్నాయి. ఫలితంగా ఆమ్ల వర్షాలు కురుస్తున్నాయి. ప్రకృతి సమతౌల్యం దెబ్బ తింటున్నది. ఫలితంగా ఋతువులు గతి తప్పుతున్నాయి. తుఫానులు, భూకంపాలూ, కరువుకాటకాలు ఒకదాని వెంట ఒకటి వస్తున్నాయి.

అయినా ఇప్పటికీ మనిషి తగినంత జాగ్రత్త పడడం లేదు. అతని కోరికలు తగ్గటంలేదు. విలాసాలా సుఖాలా వ్యామోహం నుంచీ అతడు బయట పడటంలేదు. ఈ నిర్లక్ష్యమే అతనికి ప్రమాదకరం. వీలైనంత త్వరగా అతను క్షేమకరమైన శాస్త్రసాంకేతిక విజ్ఞానం వైపు నడవాలి. భావితరాలను ఘోర నరకం నుంచీ కాపాడాలి.

शब्दार्थ

సాంకేతికరంగం	तकनीकी क्षेत्र	అతివేగంగా	बहुत तेज़ी से
వేగం	तेजी	నడుస్తున్నాడు	चल रहा है
సుదూర	बहुत दूरवाले	గ్రహాలు	ग्रह
అవలీలగా	बहुत आसानी	అడుగు	कदम
	से, सरल रूप से	విశ్వపు	विश्व की
రహస్యాలు	भेद	లోతులు	गहराइयाँ
పరమాణువు	सूक्ष्माणु	శక్తి(ని)	ऊर्जा (को)
వెలికి	बाहर की तरफ	తీస్తున్నాడు	निकाल रहा है
ఘటనలు	घटनाएँ	తన	अपने
మనుషి	मनुष्य	ప్రసారసాధనాలు	प्रसारण के
రవాణసౌకర్యాలు	यातायात की		उपकरण
	सुविधाएँ	దూరప్రాంతాలు	दूर की जगह
మానవుడు	इन्सान, मनुष्य	విజయాలు	उपलब्धियाँ
ఇబ్బంది	कष्ट	పెరుగుతున్న	बढ़ता हुआ
సంక్షోభం	आंदोलन	పరిసరాలు	आसपास
నిరంతరం	लगातार	కలుషితం	प्रदूषित
అవుతున్నాయి	हो रहे हैं	ఫలితంగా	फलस्वरूप
ఆమ్లవర్షాలు	खटाई की बारिश	కురుస్తున్నాయి	बरसने जा रहे
ప్రకృతి	प्रकृति		है
సమతౌల్యం	संतुलन	దెబ్బతింటున్నది	बिगड़ता जा
ఋతువులు	ऋतुएँ, मौसम		रहा है

గతి	मार्ग
తుఫానులు	तूफान
కరువుకాటకాలు	अकाल
తగిన	आवश्यक
తగ్గటంలేదు	घट नहीं रहा है, (कम नहीं हो रहा है)
బయటపడటం	बाहर निकलना
ప్రమాదకరం	खतरनाक
క్షేమకరమైన	कल्याणकारी
వైపు	की तरफ
భావితరాలు	आनेवाली पीढ़ियाँ
కాపాడాలి	बचाना चाहिए

తప్పుతున్నాయి	हट रहे हैं
భూకంపాలు	भूकंप
ఇప్పటికీ	अब भी
కోరికలు	इच्छा
విలాసాలు	उपयोग
వ్యామోహం	माया मोह
బయట	बाहर
నిర్లక్ష్యమే	उपेक्षा हो
వీలైన	संभव है वह
త్వరగా	शीघ्र
నడవాలి	चलना चाहिए
ఘోర	भयानक
నరకం	नरक
ఛేదించుట	सुलझाना

अभ्यास

I. पाठ के आधार पर निम्नलिखित प्रश्नों के उत्तर दीजिए।

1. మానవుడు ఏ ఏ విజయాలు సాధించాడు?
2. మనిషిని ఇబ్బంది పెడుతున్న సంక్షోభం ఏమిటి?
3. పరిసర కాలుష్యం వల్ల ఏం జరుగుతున్నది?
4. మనిషి ఏం నిర్లక్ష్యం చేస్తున్నాడు?
5. త్వరగా అతను ఏం చేయాలి?

II. `क' और `ख' शब्दों को सही प्रकार जोड़िए।

`क'	`ख'
రహస్యాలు	प्रदूषित
గ్రహాలు	प्रकृति
సంక్షోభం	भेद
ప్రకృతి	ग्रह
కలుషితం	आंदोलन

III. तेलुगु में अनुवाद कीजिए।

आजकल बंगलौर में फिल्म समारोह चल रहा है। देश विदेश की कलात्मक फिल्में यहाँ दिखाई जा रही हैं। उन फिल्मों को देखने के लिए बहुत भीड़ लगी रहती है।

वैसे भी हमारे देश के लोग फिल्मों के शौकीन हैं। टिकट लेने के लिए उन्हें लंबी कतारों में खड़ा होना पड़ता है। टिकटों को ब्लैक में खरीदकर भी लोग फिल्म देखते हैं।

IV. धरती के प्रदूषण के बारे में दस वाक्य तेलुगु में लिखिए।

8. వింబుల్డన్ స్త్రీల ఫైనల్స్ - నవ్రతిలోవా స్టెఫీగ్రాఫ్‌ల ఢీ

రేపు వింబుల్డన్‌లో జరిగే స్త్రీల ఫైనల్స్ కోసం క్రీడా ప్రపంచం ఆసక్తిగా ఎదురు చూస్తున్నది. రేపటి మ్యాచ్‌లో తొమ్మిదో సారి టైటిల్‌తో వింబుల్డన్ రికార్డు సృష్టించడం కోసం ఎదురు చూస్తున్న మార్టినా నవ్రతిలోవా గ్రాండ్‌స్లామ్ సాధించడం కోసం ఎదురు చూస్తున్న యువతార స్టెఫీగ్రాఫ్‌ను ఎదుర్కొంటుంది. మొదటి సారిగా ప్రపంచంలోని అన్ని టి.విలలోనూ ప్రత్యక్ష ప్రసారం అయ్యే ఈ మ్యాచ్‌ను కొన్ని కోట్ల మంది ప్రేక్షకులు తిలకిస్తారు. ఈ ఏర్పాటువల్ల ప్రతి సారిలాగా భారతీయ టీ.వి ప్రేక్షకులకు మ్యాచ్ ప్రసార విషయంలో సందేహాలు ఉండవు. ఈ మ్యాచ్‌లోని విజేతలు నలభై వేల పౌండ్ల నగదుతో పాటు వింబుల్డన్ షీల్డును బ్రిటీష్‌రాణి ఎలిజబెత్ చేతుల మీదుగా పొందుతారు.

కోర్టులో వర్షం నీళ్ళు నిలవకుండా అత్యాధునికమైన సింథటిక్ షీట్లు ఏర్పాటు చేస్తున్నారు. ఈ ఏర్పాట్లు పూర్తిగా ఉపయోగిస్తాయో ఉపయోగించవో రేపు సాయంత్రానికి గాని తెలియవు. కాని వాతావరణ శాస్త్రజ్ఞుల ప్రకటనల ప్రకారం ప్రతిసారి ఈ ఆటకు ఆటంకం కలిగించే వాతావరణం బహుశా ఈ సారి అంతగా బాధించక పోవచ్చు.

నవ్రతిలోవా ఆట తీరును విశ్లేషిస్తున్న కొందరు పరిశీలకుల అభిప్రాయం ప్రకారం ఆమె బ్యాక్ షాట్‌లో పటుత్వం తగ్గుతున్నది. బహుశా ఇది స్టెఫీగ్రాఫ్‌కు అనుకూలంగా మారవచ్చు. అయితే అదే సందర్భంలో మరి కొందరి అభిప్రాయం ఇలా ఉన్నది. సీనియర్ క్రీడాకారిణి, లాన్ కోర్టులో అనుభవజ్ఞురాలు అయిన నవ్రతిలోవా యువ క్రీడాకారిణి స్టెఫీగ్రాఫ్‌ను బహుశా ముప్పుతిప్పలు పెట్టవచ్చు. ఇంకా కొందరు పరిశీలకుల విశ్లేషణ ప్రకారం ఈ సంవత్సరం వరుసగా అన్ని కోర్టులూ గెలుస్తూ మంచి ఫామ్‌లో ఉన్న స్టెఫీగ్రాఫ్ నవ్రతిలోవాకు గట్టిపోటీ ఇవ్వగలదు. ఈ ఊహాగానాలు ఫలిస్తాయో లేవో త్వరలోనే తేలిపోతుంది. ఏది ఏమైనా రేపు జరగబోయే ఈ మ్యాచ్ మంచి ఆసక్తికరంగా ఉండగలదు.

రేపటి మ్యాచ్‌లోని విజేతతో సుప్రసిద్ధ క్రీడా జర్నలిస్టు ఖేలన్ చక్రవర్తి ఇంటర్వ్యూ ఎల్లుండి మా కల్పిత వార్త లో చూస్తారు.

शब्दार्थ

రేపు	कल	జరిగే	होनेवाले
స్త్రీల	महिलाओं का	క్రీడాప్రపంచం	खेल की दुनिया
ఎదురు	सामना	రేపటి	कल (का,के,की)
తొమ్మిదోసారి	नौवी बार	సృష్టించడం	स्थापना करना

సాధించడం	कमाना	యువతార	युवा सितारा
ఎదుర్కొను	सामना करना	ఎదుర్కొంటుంది	सामना करती
ప్రత్యక్ష ప్రసారం	सीधा प्रसारण		है
అయ్యే	होनेवाले	కోట్లు	करोड़
ప్రేక్షకులు	दर्शक	తిలకిస్తారు	देखेंगे
ఏర్పాటు	व्यवस्था	వల్ల	के कारण
ప్రతిసారి	हर बार	విషయం	मामला
ఉండవు	नहीं होंगें	విజేతలు	विजेता
నలభైవేల పౌండ్లు	चालीस हजार	నగదు	नकद
	पौवुंड	చేతులమీదుగా	हाथों द्वारा
పొందుతారు	पायेंगे	వర్షం	बरसात
నీళ్ళు	पानी	నిలవకుండా	इकट्ठा नहीं
అత్యాధునికమైన	अति नवीन	పూర్తిగా	पूरी तरह से
	होने के लिए	ఉపయోగం	उपयोग
సాయంత్రం	शाम को	శాస్త్రజ్ఞులు	वैज्ञानिक
ప్రకటనలు	विज्ञापन	ప్రకారం	के अनुसार
ఆటంకం	रुकावट, बाधा	బహుశా	प्रायः
భాధించకపో	कष्ट नहीं देता	తీరు	विधान
వచ్చు	होगा	విశ్లేషిస్తున్న	विश्लेषण करने
పరిశీలకులు	परीक्षक,		वाले
	जाँच करनेवाला	అభిప్రాయం	मत
పటుత్వం	दृढ़ता	తగ్గుతున్నది	कम हो रही है

అనుకూలం	अनुकूल/सुविधा	మారవచ్చు	बदलना होगा
సందర్భం	प्रसंग	క్రీడాకారిణి	खिलाड़ी
అనుభవజ్ఞురాలు	अनुभवी	ముప్పుతిప్పలు	बहुत सी
పెట్టవచ్చు	देना होगा		कठिनाइयाँ
సంవత్సరం	साल	వరుసగా	लगातार
గట్టిపోటీ	चुनौती	ఇవ్వగలరు	दे सकता है
ఊహాగానాలు	कल्पनाएँ	ఫలిస్తాయో లేదో	सफल होगा या
త్వరలోనే	जल्दी से		नहीं
తేలిపోతుంది	स्पष्ट हो जाएगा	జరగబోయే	चलनेवाला
ఆసక్తికరంగా	रोमांचक	ఉండగలదు	हो सकता है
సుప్రసిద్ధ	जानेमाने	క్రీడాజర్నలిస్టు	खेल पत्रकार
ఎల్లుండి	परसों (आनेवाला)	కల్పితవార్త	कल्पित
చూస్తారు	देखेंगे		समाचार

अभ्यास

I. **पाठ के आधार पर निम्नलिखित प्रश्नों के उत्तर दीजिए ।**

1. వింబుల్డన్ లో జరిగే స్త్రీల ఫైనల్స్‌లో ఎవరు ఎవరిని ఎదుర్కొంటారు?
2. కోర్టులో ఏం ఏర్పాట్లు చేస్తున్నారు?
3. స్టెఫీకి ఏది అనుకూలం?
4. స్టెఫీ తన ప్రత్యర్థికి ఎలా గట్టిపోటీ ఇవ్వగలదు?
5. ఎల్లుండి `కల్పిత వార్త' లో వచ్చే విశేషం ఏమిటి?

II. `क' और `ख' शब्दों को सही प्रकार जोड़िए।

`क'	`ख'
రేపు	संदेह
యువతార	कुछ
కొన్ని	कल
సందేహాలు	बरसात
వర్షం	युवा सितारा

III. तेलुगु में अनुवाद कीजिए ।

प्रिय किरण,

अगले महीने हमारे शहर में हॉकी के मॅच शुरु होनेवाले हैं। तुम्हें तो हॉकी का खेल बहुत पसन्द है। इस बार हमारी टीम बहुत अच्छी है। बहुत बढ़िया खिलाड़ी आ रहे हैं। हमारा गोलकीपर तो बहुत ही चुस्त है। तीन मैच होंगे। तुम्हारे लिए भी टिकट खरीद रहा हूँ। अगले महीने तुम्हारी छुट्टियाँ हैं। आशा है तुम अवश्य आओगे। अपने आने के बारे में लिखना। मैं तुम्हारे पत्र की प्रतीक्षा करूँगा।

तुम्हारा वरुण

IV. किसी एक खेल के बारे में पाँच वाक्य तेलुगु में लिखिए।

9. పరమానందయ్యగారి శిష్యులు

పరమానందయ్యగారికి ఏడుగురు శిష్యులు. వాళ్ళు పరమ అమాయకులు. చెప్పినది తు.చ. తప్పకుండా చేస్తారు. వెనుకా ముందూ ఆలోచించరు. సమయం సందర్భం గుర్తించరు.

ఒక సారి పరమానందయ్యగారు గ్రామాంతరం వెళ్ళారు. వెళ్ళడానికి ముందు ఆయన వారికి ఇలా చెప్పారు, "ఇక్కడ దొంగలు వస్తారు. తెలిసిన వాళ్ళుగా నటిస్తారు. కనుక జాగ్రత్తగా ఉండాలి".

ఇంతలో పరమానందయ్యగారి బాల్య స్నేహితుడు ఆయనను చూడడానికి వచ్చాడు. ఆయన ఇలా అన్నాడు "పరమానందయ్యగారు ఎక్కడ? ఆయన నా బాల్య స్నేహితుడు".

పరమానందయ్యగారి శిష్యులు తమలో ఇలా అనుకున్నారు "ఈయన తెలిసిన వాడుగా నటిస్తున్నాడు. కనుక ఈయన దొంగే."

వెంటనే వాళ్ళంతా ఆయనను చావ బాదారు. స్తంభానికి కట్టారు. రాజ భటులకు అప్పగించారు.

పరమానందయ్యగారికి జరిగినది తెలిసింది. ఆయన తన స్నేహితుడిని రాజ భటుల బారి నుంచి కాపాడారు. తన శిష్యులను మందలించారు. వారితో ఇలా అన్నారు. "పెద్ద మనుషులు ఇంటికి వచ్చినప్పుడు అలా అమర్యాద చేయకూడదు. వారిని నా తరఫున

ఆహ్వానించాలి. చక్కగా గౌరవించాలి."

కొంతకాలం తరువాత పరమానందయ్యగారు మరోసారి పక్క ఊరికి వెళ్ళారు. అప్పుడు ఇద్దరు నిజం దొంగలు అక్కడికి వచ్చారు. పరమానందయ్యగారి శిష్యులు తమలో ఇలా అనుకున్నారు, "వీళ్ళు పెద్ద మనుషులురా రండి గౌరవిద్దాం". దొంగలు అటువస్తున్న శిష్యులను చూశారు. పరుగెత్తబోయారు. శిష్యులు వాళ్ళను వెంబడించారు. పట్టుకున్నారు. గురువుగారి తరఫున ఆహ్వానం పలికారు. వాళ్ళను స్తంభానికి కట్టారు. సకల మర్యాదలూ చేశారు."

ఇంతలో గురువుగారు అక్కడికి వచ్చారు. అసలు దొంగలను గుర్తించారు. రాజ భటులకు అప్పగించారు. తమ శిష్యులను అభినందించారు. శిష్యులకు జరిగినది అర్థం కాలేదు.

शब्दार्थ

ఏడుగురు	सात लोग	పరమ	बहुत ही
అమాయకులు	भोले भाले	చెప్పినది	जो कहा जाता है वह
తు.చ. తప్పకుండా	सभी काम करना	చేస్తారు	करते हैं
వెనుకాముందు	आगे पीछे	ఆలోచించరు	नहीं सोचते हैं
ఆలోచన	विचार	ఒకసారి	एक बार
గ్రామాంతరం	गाँव के बाहर	చెప్పారు	कहे थे

దొంగలు	चोर	తెలిసినవాళ్ళు	पहचान के लोग
నటిస్తారు	बनाते हैं		
ఇంతలో	इतने में	బాల్యస్నేహి	बचपन का
వచ్చాడు	आया	తుడు	दोस्त
అన్నాడు	कहा	తమలో	आपस में
చావబాదు	मरने तक पीटना	స్తంభం	स्तम्भ
కట్టు	बाँधना	రాజభటులు	राजा के सेवक
అప్పగించు	सौंपना	జరిగినది	गुजरा हुआ
బారి	बारी	కాపాడారు	बचाए
మందలించు	डाँटे	అన్నారు	कहे
పెద్దమనుష్యులు	बड़े लोग	అమర్యాద	अपमान
	(पूजनीय)	తరఫున	की तरफ से
ఆహ్వానం	निमंत्रण	ఆహ్వానించాలి	निमंत्रण देना
గౌరవించు	सम्मान करना	కొంతకాలం	कुछ समय
	(चाहिए)	తరువాత	बाद
పక్క ఊరు	आसपास का गाँव	వచ్చారు	वे आ गये
పరుగెత్తు	दौड़ना	వెంబడించు	पीछा करना
పట్టుకొను	पकड़ लिया	పలుకు	बात करना
సకలమర్యాదలు	सभी सम्मान	పలికారు	बोल दिया
చేశారు	किया	గుర్తించు	पहचानना
అభినందించు	अभिनन्दन करना	అర్థం కాలేదు	समझ में नहीं आया

अभ्यास

I. पाठ के आधार पर निम्नलिखित प्रश्नों के उत्तर दीजिए ।

1. పరమానందయ్యగారి శిష్యులు ఎలాంటివారు?
2. పరమానందయ్యగారు తన శిష్యులకు ఏమని జాగ్రత్తలు చెప్పారు?
3. ఇంటికి వచ్చిన పెద్దమనిషి గురించి పరమానందయ్యగారి శిష్యులు ఏమనుకొన్నారు?
4. పరమానందయ్యగారు తన శిష్యులను ఏమని మందలించారు?
5. పరమానందయ్యగారు తన శిష్యులను ఎందుకు అభినందించారు?

II. `क' और `ख' शब्दों को सही प्रकार जोड़िए।

`क'	`ख'
అమాయకులు	स्तम्भ
దొంగలు	बंधन
ఒకసారి	चोर
కట్టు	भोले भाले
స్తంభం	एक बार

III. तेलुगु में अनुवाद कीजिए ।

महँगाई दिन - प्रतिदिन बढ़ती जा रही है। कल मैं बाजार गई

थी। हर चीज मँहगी थी। कोई भी सब्जी सात आठ रुपये किलो से कम नहीं थी। आटे दाल का भी यही हाल था। गेहूँ सात रुपये किलो और चावल नौ रुपये किलो। दालों के दाम तो और भी ज्यादा थे। फिर भी थोड़ा थोड़ा सब सामान खरीदा। दादाजी ठीक कहते थे। उनके जमानेमें लोग जेब में पैसे ले जाते थे और थैला भरकर सामान लाते थे। अब हम थैला भरकर पैसे ले जाते है और जेब में सामान लाते है।

IV. एक छोटी नीति कहानी पढ़कर उसका सारांश अपने वाक्यों में (तेलुगु में) लिखिए।

10. వ్యాపారి - వినియోగదారి

కొందరు వ్యాపారస్థుల దృష్టిలో వ్యాపారం అంటే వినియోగదారుడిని మోసపుచ్చటమే. వాళ్ళ అభిప్రాయం ప్రకారం ఈ పని ఎంత బాగా చేయగలిగితే అతను అంత నిపుణుడైన వ్యాపారి. వినియోగదారులలో కూడ చాలామంది ఇది వ్యాపార లక్షణంగా భావిస్తారు. అందువల్ల ఈ మోసాన్ని ఉపేక్షిస్తారు. ఎప్పటికప్పుడు మోసగింపబడుతూ ఉంటారు. "మనం ఏం చేయగలం? చేతనైతే ముందే జాగ్రత్తగా ఉండాలి". ఇదీ ఈ రకం వినియోగదారులవాదం.

లాభానికి వస్తువులనూ, సేవలనూ అందించే వృత్తినే వ్యాపారం అంటారు. అమ్మడం, కొనడాలనే వర్తకం అంటారు. వర్తకంలో అమ్మేవాడికి, కొనేవాడికీ మధ్య ఒక ఒప్పందం ఉంటుంది. ప్రభుత్వం వ్యాపారస్థుడి చేత అతను అమ్ముతున్న వస్తువులోని అంశాలూ, దాని బరువూ, ఘన పరిమాణం, పొడవులాంటి కొలతలూ, ఉత్పత్తి తేదీ, ఒక వేళ గడువుతేదీ ఉంటే అదీ, పన్నులతో లేదా పన్నుల్లేకుండా ఆ వస్తువు ధరా - ఇటువంటివన్నీ ప్రకటింప జేస్తుంది. ఈ ప్రకటనలతో వస్తువుని అందిస్తున్న వ్యాపారస్థుడు తన గిరాకీని లేదా తన కొనుగోలుదారును లేదా వినియోగదారిని నమ్మిస్తున్నాడు. ఒకవేళ

వ్యాపారస్థుడు అమ్మే వస్తువు ప్రకటనకు విరుద్ధంగా ఉంటే ఒప్పంద ఉల్లంఘన నేరం కింద, మోసపుచ్చే నేరం కిందా అతను శిక్షింపబడతాడు. ఇదికాక వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం ఒకటి ప్రత్యేకంగా ఉంది.

ఇటువంటి విషయాలు చాలామంది వినియోగదారులకు తెలియవు. అందువల్ల వినియోగదారుల చేత ఈ విషయాలను గ్రహింపజేసే ఉద్యమాలు ఇప్పుడు నడిపించ బడుతున్నాయి. ఈ ఉద్యమాల నిర్వాహకులు వినియోగదారులలో తమ హక్కుల పట్ల అవగాహనను పెంపొందిస్తారు. వినియోగదారుల చేత నమోదు చేయబడిన కేసులు త్వరగా పరిష్కరింపబడేలా చూస్తారు.

शब्दार्थ

వినియోగదారుడు	ग्राहक	మోసపుచ్చు	घोखा देना
నిపుణుడు	कुशल	వ్యాపారలక్షణం	व्यापार लक्षण
భావించు	मानना	మోసం	धोखा
ఉపేక్ష	उपेक्षा	ఉపేక్షిస్తారు	उपेक्षा करते हैं
మోసగింపబడు	धोखा खाना	చేతనైతే	अमर हो सके
వాదం	सिद्धांत	అందించు	पहुँचाना
వృత్తి	धंधा	వర్తకం	व्यापार
ఒప్పందం	सहमति	అంశాలు	अंश
బరువు	भार, वजन	ఘన పరిమాణం	बड़ा परिमाण

పొడవు	लंबा	కొలతలు	प्रमाण
ఉత్పత్తి	उत्पत्ति	తేది	तारीख
ఒకవేళ	अगर	గడువు	आखिरी तारीख
కొనుగోలుదారు	खरीदने वाला	విరుద్ధంగా	विरुद्ध
ఒప్పంద ఉల్లంఘన	समझौता का	నేరం	दोष
	उल्लंघन	శిక్షింపబడు	सजा दी जानी
వినియోగదారుల	ग्राहक के अधि-	గ్రహింపజేస్తే	समझाया जाये
హక్కుల పరి	कारों की रक्षा	నిర్వాహకులు	निर्बाह करनेवाले
రక్షణ చట్టం	के लिए कानून	అవగాహన	बोध, प्रवेश
నమోదు	नामित करना	కేసులు	मुकद्दमे
పరిష్కరింపబడు	फैसला करना		

अभ्यास

I. पाठ के आधार पर निम्नलिखित प्रश्नों के उत्तर दीजिए ।

1. కొందరు వ్యాపారుల దృష్టిలో వ్యాపారం అంటే ఏమిటి?
2. వ్యాపారం అంటే?
3. వర్తకం అంటే?
4. ప్రభుత్వం వ్యాపారస్థుడి చేత ఏం ప్రకటింపజేస్తుంది?
5. వినియోగ దారుల ఉద్యమాల నిర్వాహకులు ఏం చేస్తారు?

II. `क' और `ख' शब्दों को सही प्रकार जोड़िए।

` क'	`ख'
ఉపేక్ష	नामित
నిపుణుడు	ग्राहक
అంశాలు	कुशल
వినియోగదారుడు	उपेक्षा
నమోదు	अंश

III. तेलुगु में अनुवाद कीजिए ।

भारत एक कृषिप्रधान देश है। हमारी अधिकांश जनसंख्या गाँवों में रहती है। यह दुख की बात है कि हमारे गाँव अभी भी पिछड़े हुए हैं। स्वतंत्रता के बाद हमारी सरकारने ग्राम विकास की बहुत सी योजनाएँ बनाई। पिछले कुछ सालों से बहुत सी स्वैच्छिक संस्थाएँ भी इस क्षेत्र में योगदान दे रही है। गाँवों में बिजली पहुँचाई जा रही है। बैंक खोले जा रहे है। सिंचाई के उपकरण दिए जा रहे हैं। गाँव वालों को साक्षर बनाया जा रहा है। सरकार ने इसके लिए राष्ट्रीय तकनीकी मिशन भी चलाया है। स्वैच्छिक संस्थाओं और समाज सेवा में लगे व्यक्तियों की सहायता से हमारे गाँवों का भी विकास किया जा सकेगा।

IV. `उपभोक्ता अधिकार' के बारे में आठ वाक्य तेलुगु में लिखिए।

11. వరకట్నం పై ఒగతెగని చర్చ

సుజాతా, సునీలా, ప్రతాప్, ప్రభాకర్ పెళ్ళిళ్ళూ వరకట్నం వంటి విషయాలను గురించి తమలో తాము చర్చించుకొంటున్నారు.

"సాంప్రదాయకమైన పెళ్ళిళ్ళ కంటే ప్రేమ పెళ్ళిళ్ళూ, రిజిష్టరు పెళ్ళిళ్ళూ మంచివి. సాంప్రదాయకమైన పెళ్ళిళ్ళలో ఖర్చు ఎక్కువ. పైగా వరకట్నం లాంటి దురాచారాలు కూడ ఉన్నాయి" అన్నది సుజాత ప్రారంభంలో.

"ఎవరి శక్తి మేరకు వాళ్ళు ఖర్చు పెట్టుకుంటున్నారు. ఎవరికి ఎంత వీలైతే అంత వరకట్నం ఇచ్చుకుంటున్నారు. అటువంటప్పుడు మనకు అభ్యంతరం ఎందుకు ఉండాలి" అన్నాడు ప్రభాకర్ కొంటెగా.-

"ఏం కాదు. బాగా డబ్బుగల వాళ్ళకు మాత్రం ఇచ్చుకోవడం పుచ్చుకోవడం ఒక ఆట. కాని వాళ్ళను అనుకరించే మధ్య తరగతి వాళ్ళు మాత్రం శక్తికి మించిన ఖర్చులకు పోతున్నారు. తమను తాము అష్ట కష్టాలు పెట్టుకుంటున్నారు", అన్నాడు ఆవేశంగా ప్రతాప్.

అసలు వరకట్నం ఖర్చుల సమస్య మాత్రమే కాదు యువతీ యువకుల ఆత్మాభిమానపు సమస్య. వరకట్నం పేరుతో

యువకులు తమను తాము అమ్ముకుంటున్నారు. కట్నం తీసుకోవడం బహుమతుల్ని బలవంతంగా తీసుకోవడం ఒకటే. ఇది సిగ్గుచేటు. వరకట్నం కారణంగానే చాలామంది యువతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు" అన్నది మరింత ఆవేశంగా సునీల.

ఇలా పొద్దుపోయేదాకా వాళ్ళు నలుగురూ ఒకరితో ఒకరు తీవ్రంగా వాదించుకున్నారు. అయినా ఒక నిర్ణయానికి చేరుకోవడం కష్టం అయింది.

शब्दार्थ

పెళ్ళిళ్ళు	शादियाँ	వరకట్నం	दहेज
చర్చించుకొను	चर्चा करना	ఖర్చు	ख़र्चा
దురాచారాలు	दुराचार, बुरे रिवाज	శక్తిమేరకు	ताकत के अनुसार
అటువంటప్పుడు	उस संदर्भ में	అభ్యంతరం	आपत्ति
కొంటెగా	शरारत में	డబ్బుగలవాళ్ళు	धनी लोग
ఇచ్చుకోవడం	देना	పుచ్చుకోవడం	लेना
అనుసరించు	अनुसरण करना	మధ్యతరగతి	मध्यम वर्ग
ఖర్చులకు	खर्चों की ओर	అష్టకష్టాలు	अनेक कष्ट
పోతున్నారు	बढ़ रहे है	ఆవేశం	जोश
సమస్య	समस्या	ఆత్మాభిమానం	स्वाभिमान
తమను తాము	अपने आप की	బలవంతంగా	ज़बरदस्ती

అమ్ముకొను	बेचना	సిగ్గుచేటు	शरम की बात
కారణం	कारण	ఆత్మహత్య	खुदकुशी, आत्महत्या
పొద్దుపోయే దాకా	देर रात तक	తీవ్రంగా	तीव्र रुप से
		వాదించుకొను	चर्चा करना
నిర్ణయం	निर्णय करना	చేరుకోవడం	पहुँचना

अभ्यास

I. पाठ के आधार पर निम्नलिखित प्रश्नों के उत्तर दीजिए ।

1. నలుగురు స్నేహితులు ఏం చేస్తున్నారు?
2. పెళ్ళి గురించి సుజాత ఏం చెప్పింది?
3. అందుకు ప్రభాకర్ ఏమన్నాడు?
4. ఎవరు తమని తాము అష్ట కష్టాలు పెట్టుకొంటున్నారు?
5. వరకట్నం గురించి సునీల ఏమన్నది?

II. `क' और `ख' शब्दों को सही प्रकार जोड़िए।

`क'	`ख'
ఖర్చు	जोश
వరకట్నం	शादी
శక్తి	व्यय
పెళ్ళి	दहेज
ఆవేశం	ताकत

12. మానవీయత

నాకు ఈ ప్రయాణాలతో విసుగ్గా ఉన్నది. ఈ ముసలితనంలో మాకు ఎక్కేరైలు దిగేరైలు, లాడ్జీలూ సత్రాలు రకరకాల భోజనాలూ ఫలహారాలు, రకరకాల మనుషులూ భాషలూ ఆచారాలూ, ఇంకా ఎన్నాళ్ళో ఈ దేశ సంచారం! మా శ్రీమతిగారి ఈ నిరంతర తీర్థ యాత్రల పర్వం ఎప్పటికి ముగుస్తుందో కాని, తిరిగే సరదా ఉన్న నాకే రైళ్ళ మీదా, బస్సుల మీదా విసుగు పుడుతూ ఉంది.

ఆవిడకు మాత్రం ఇదంతా ఒక మహదానందంగా ఉన్నట్లుంది. ఇంటి దగ్గర ఉన్నప్పుడు "అమ్మాయిని చూడాలి. అబ్బాయిని చూడాలి" అంటుంది. ఇప్పుడు ఆమెకు ఎవరూ గుర్తుకు రావడం లేదు. కొత్త వారితో ఎంత చొరవగా కలసిపోతుంది! ఏ భాష మాట్లాడే వాళ్ళనైనా క్షణంలో పలుకరిస్తుంది. ఈవిడ తెలుగులోనే మాట్లాడుతుంది. వాళ్ళు వాళ్ళ భాషలోనే మాట్లాడుతారు. అయినా వాళ్ళ మధ్య సంభాషణ సాగుతూనే ఉంటుంది. ఒకరికొకరు సహాయం చేసుకుంటారు. ఒకళ్ళకొకళ్ళు ఆత్మీయులవుతారు. నేను చదువుకొన్న `భిన్నత్వంలో ఏకత్వం,' `జాతీయ సమైక్యత' లాంటి పెద్ద పెద్ద పదాలు ఆమెకు తెలియవు, ఏ ఊరు ఏ రాష్ట్రంలో ఉన్నదో? ఏ రాష్ట్రపు సరిహద్దులు ఎక్కడ

III. तेलुगु में अनुवाद कीजिए ।

आन्ध्र प्रदेश में अपने सगे मामा के साथ शादी करने का रिवाज़ है। मुझे भी एक शादी में शरीक होने का मौका मिला था। तब मैं अपने पति के साथ हैदराबाद में रहती थी। मेरी एक सहेली की बहन की शादी थी। शादी का रस्मो रिवाज़ भी कुछ अलग ही था। दुल्हन का फूलों से शृंगार किया जाता है। मामा द्वारा दुल्हन को टोकरी में बिठाकर विवाहमंडप में लाया जाता है। दुल्हन के सिर पर गुड़ और जीरा रखने की रस्म की जाती है। सब लोग दुल्हन पर अक्षत डालते हैं। तरह तरह की मिठाइयाँ बनायी जाती हैं।

IV. 'दहेज़ का दुराचार' के विषय पर एक छोटा लेख तेलुगु में लिखिए।

ముగుస్తాయో? కూడ ఆమెకు తెలియవు. అయితే ఈ తెలియక పోవడం వల్లనే ఆమెకు అంతా తెలుసునని అనిపిస్తున్నది.

లేకపోతే చూడండి. ఈ రైలు పెట్టెలోని ఉత్తరాది దంపతులు కూడ అప్పుడే ఆమెకు సన్నిహితులయ్యారు. రాత్రంతా వాళ్ళతో ఏదో మాట్లాడుతూనే ఉన్నది.

నాకు మాత్రం బాగా నిద్ర పట్టింది. నిద్రలో ఒక కల కూడ వచ్చింది. విచిత్రమైన కల. ఏ మాత్రం భక్తిలేని నాకు శివుడు కలలో కనిపించాడు. "ఇది రామేశ్వరం. నువ్వు నీ భార్యతో కాశీనుంచి వస్తున్నావు కదూ! కాశీలోని గంగాజలం ఇక్కడ కలపాలి అనుకుంటున్నావు కదూ! ఇప్పుడు ఆ అవసరం లేదు. నీ భార్య నాకు ఆ గంగాజలంతో అభిషేకం చేయించింది. నాకు ఆ పవిత్ర జలం తాగించింది కూడా!" అన్నాడు శివుడు. ఈవిడ చొరవ బంగారంగానూ! ఇక్కడా నన్ను ఓడించిందీ అనుకున్నాను. నాకు మాట మాత్రమైనా చెప్పలేదే. అడుగుతానుండు అనుకున్నాను. ఇంతలో మెలకువ వచ్చింది.

మా ఆవిడ నన్ను హడావుడిగా పిలుస్తున్నది. "ఏమండీ! పక్కగదిలో ఆవిడకు ఎక్కువ తక్కువగా ఉన్నదండీ మీ హోమియో వైద్యం ఇక్కడ ఉపయోగపడుతుందేమో చూడండి" అంటోంది. తన స్వంత చెల్లెలి ప్రాణం మీదికి వచ్చినట్లుగా కంగారు పడుతూన్నది. నా మందుల పెట్టెతో వెళ్ళాను. ఆమె భర్తను రోగలక్షణాలు వివరంగా అడుగుతున్నాను

"మీ చాదస్తం తరువాత, ముందు ఆమెకు ఏదో ఒక మందు ఇవ్వండి" అన్నది మా ఆవిడ. ఆమె భర్త దీనంగా నా వైపు చూస్తున్నాడు.

నేను మందుల పెట్టె తెరుస్తున్నాను. ఇంతలో ఆ ఉత్తరాది ఆవిడకాళ్ళు చల్లబడుతున్నాయి. కళ్ళు మూసుకుంటున్నాయి. వెంటనే ఆమె అరికాళ్ళను చేతులతో మర్దన చేశాను. అప్పటికి ఆవిడ భర్త కంగారులోంచి కోలుకున్నాడేమో చురుకుగా ఆమె అర చేతులను అలాగే మర్దన చేశాడు.

మా ఆవిడ కాశీచెంబు తీసింది. మూత పగుల గొట్టింది. ఆ ఉత్తరాది ఆవిడ ముఖంమీద ఆ నీళ్ళు చల్లింది. ఆమె తల తన ఒడిలో పెట్టుకుంది. ఆమె నోరు తెరుచుకుంటున్నది. మా ఆవిడ ఆమె నోట్లో గంగా జలం పోసింది.

క్షణాలు గడుస్తున్నాయి. ఆవిడ మెల్లగా కళ్ళు తెరిచింది. ముఖంలో చెమటలు పడుతున్నాయి. "అమ్మయ్య! ఈవిడ తేరుకుంది" అనుకున్నాను. గాలి మార్పిడి వల్ల సుస్తీ అయినట్లుంది. ఎపికాక్-30 పొటెన్సీలో ఒక డోసు ఇచ్చాను. ఆమె కొన్ని గంటల్లో తేరుకుంది.

"మీరిద్దరూ సమయానికి పార్వతీ పరమేశ్వరులలాగా వచ్చారు. మీ మేలు ఎన్నటికీ మరచిపోము" అన్నాడు ఉత్తరాది ఆయన హిందీలో.

నాకు నా కల గుర్తుకు వచ్చింది. నా లాగా మా ఆవిడ "మానవ సేవే మాధవ సేవ" లాంటి పెద్ద మాటలు చెప్పదు.. అమాయకంగా చిన్న పాపాయిలా నిద్రపోతూ ఉంది నా ఒడిలో.

నా ఆలోచనలతో పాటు మా రైలు రామేశ్వరం వైపు సాగుతూనే ఉన్నది.

शब्दार्थ

ప్రయాణాలు	यात्राएँ	విసుగ్గా	ऊब, उचाट
ముసలితనంలో	बुढ़ापे में	ఎక్కే రైలు	चढ़नेवाला रेल
దిగే రైలు	उतरने का रेल	సత్రాలు	यात्रियों के रहने की जगह,
భోజనాలు	भोजन		
ఎన్నాళ్ళో	कितने दिनें	దేశ సంచారం	देश घूमना
నిరంతర	लगातार	తీర్థయాత్రలు	तीर्थ यात्रें
పర్వం	पर्व	ఎప్పటికి	कब तक
ముగుస్తుందో	खतम हो जाएगा	తిరిగే	घूमने वाला
మహానందం	बड़ा आनंद	గుర్తు	याद
గుర్తుకురావడం లేదు	याद नहीं आता	చొరవగా	हिम्मत से
కలసిపోతుంది	मिलना	పలుకరించు	बोलना, बात करना
వాళ్ళవాళ్ళ	अपनी अपनी		
మాట్లాడుతారు	बोल लेते हैं	సంభాషణ	संभाषण
సాగుతూనే	चलते ही	సహాయం	मदद
ఆత్మీయులు	अपने प्रिय लोग	చదువుకొన్న	पढ़े गये

భిన్నత్వం	अनेकता	ఏకత్వం	एकता
జాతీయ	राष्ट्रीय एकता	పదాలు	शब्द
సమైక్యత		రాష్ట్రం	राज्य
సరిహద్దులు	सीमाएँ	తెలియకపో	नहीं जान पाने
అనిపిస్తుంది	लग रहा है	వడం వల్ల	के कारण ही
లేకపోతే	नहीं तो	రైలు పెట్టె	रेल का डिब्बा
ఉత్తరాది	उत्तर के	సన్నిహితులు	सन्निहित
అయ్యారు	हो गये	రాత్రి	रात
నిద్రపట్టింది	नींद आ गयी	కలవచ్చింది	सपना आया
విచిత్రమైన	अज़ीब	ఏ మాత్రం	कुछ भी, कितने
శివుడు	शिव	కనిపించాడు	दर्शन दिए
వస్తున్నావు	आ रहे हो	గంగాజలం	गंगाजल
కలపాలి	मिलाना चाहिए	అవసరం	आवश्यकता
అభిషేకం	अभिषेक	చేయించింది	करवायी है
తాగించింది	पिलायी है	చొరవ	प्रवेश
మాటమాత్రం	एक बात तक	బంగారంగాను	सोना जैसे होना
చెప్పలేదు	बतायी नहीं		(आसानी से होना)
అడుగుతానుండు	अभी पूछ लेता	మెలకువ	जागृति
	हूँ	హడావుడి(గా)	घबराहट में
పిలుస్తున్నది	बुला रही थी		जल्दी करती
ఎక్కువ	गंभीर हालत में		हुई
తక్కువ(గా)		హోమియో	होमियोपैथी

వైద్యం	वैद्य	స్వంత	अपनी ही
వచ్చినట్లు	आयी इस तरह	కంగారుపడు	घबराया जाना
మందులపెట్టె	दवाइयों की	వెళ్ళాను	गया
	पेटी	రోగలక్షణాలు	रोग लक्षण
చాదస్తం	जरूरत से	తరువాత	फिर
	ज्यादा करना	దీనంగా	करूणा से
తెరుస్తున్నాను	खोल रहा था	కాళ్ళు	पैर
చల్లబడుతున్నాయి	ठंडे हो रहे थे	కళ్ళుమూసు	आँखें बंद हो
అరికాళ్ళు	तलवों	కొను	रही थी
మర్దన	मालिश	కోలుకొను	ठीक होना
అరచేయి	हथेली		(बीमारी से)
కాశీచెంబు	काशी का गंगा-	తీసింది	निकाली
	जली पात्र	మూత	ढक्कन, ढकना
పగులగొట్టు	तोड़ देना	ముఖం	चेहरा
చల్లుట	छिड़कना,बिखे-	తల	सिर
	रना, फेंकना	నోరు	मुँह
తెరుచుకుం	खुल रही थी	క్షణాలు	पल
టున్నది		గడుస్తున్నాయి	बीत रहे थे
మెల్లగా	धीरे धीरे	చెమటలు	पसीना
పడుతున్నాయి	निकल आ रही	అమ్మయ్య	शुक्र है भगवान
	थी		का

తేరుకుంది	ठीक हुई	గాలిమార్పిడి	हवा के बदलाव
సుస్తీ	बीमारी छोटी सी	డోసు	मात्रा
ఇచ్చాను	दिया	మేలు	(किया गया)
మరచి పోయి	नहीं भूलेंगे		उपकार
మానవసేవే	मनुष्य की सेवा के	మాధవసేవ	भगवान की सेवा द्वारा ही कर
చెప్పదు	नही कहती है		सकते है।
అమాయకంగా	भोले चेहरे से	చిన్నపాపా	छोटे शिशु की
ఆలోచనలు	विचार	యిలా	तरह
సాగుతూనే ఉన్నది	चलते ही रहे है		

अभ्यास

I. पाठ के आधार पर निम्नलिखित प्रश्नों के उत्तर दीजिए ।

1. రచయితకు ఎందుకు విసుగ్గా ఉన్నది?
2. వాళ్ళ ఆవిడకు ఎందుకు ఆనందంగా ఉన్నది?
3. రచయితకు ఏం కల వచ్చింది?
4. రచయిత భార్య ఎందుకు కంగారుపడింది?
5. రచయిత దంపతులతో ఉత్తరాది ఆవిడ భర్త ఏమన్నాడు?

II. `क' और `ख' शब्दों को सही प्रकार जोड़िए।

`क'	`ख'
గంగా	పురుషార్థం
జాతీయ	మాధవసేవ

మానవసేవే	ఏకత్వం
భిన్నత్వంలో	జలం
పుణ్యం	సమైక్యత

III. तेलुगु में अनुवाद कीजिए ।

किसी भी राष्ट्र की सबसे अमूल्य निधि है - उसके गौरवपूर्ण अतीत की स्मृतियाँ और उज्ज्वल भविष्य की आशाएँ। हम अपने देश में दोनों को ही विद्यमान पाते है। हमारे भव्य मंदिर, हमारा साहित्य, हमारा दर्शन आदि हमारे गौरवपूर्ण इतिहास का परिचय देते हैं। हमारे बाँध, हमारे कल कारखाने, हमारी वैज्ञानिक प्रगति आदि हमारे उज्ज्वल भविष्य के द्योतक हैं। हमारी आस्था दोनों में ही हैं।

IV. किसी पत्रिका में से एक अच्छी कहानी चुनकर उसे संक्षिप्त रूप में तेलुगु भाषा में लिखिए।

13. ఫిర్యాదు

ఇన్స్పెక్టరు గారికి,
అమీర్‌పేట పోలీసుస్టేషను
అమీర్ పేట
హైదరాబాదు

అయ్యా,

నేను అమీర్ పేట పోలీస్‌స్టేషన్ పరిధి లోని శాంతినగర్ కాలనీవాసిని. మా కాలనీలో రోజు రోజుకీ వివిధ రకాల గలభాలు పెరిగిపోతూ ఉన్నాయి. వ్యాపార ప్రకటనదారులు పెద్దగా రికార్డులు పెడుతూ మైకుల్లో అరుస్తూ వీధుల్లో తిరుగుతున్నారు. జేబు దొంగలు విచ్చల విడిగా తిరుగుతూ పర్సులూ, బంగారు దండలూ కొట్టేస్తున్నారు. మొన్న ఒక రోజు కొందరు తాగుబోతులు అల్లరి చేస్తూ మా పక్క ఇంటి ఆవిడ మీదికి వచ్చారు. మరొక రోజు జులాయి కుర్రాళ్ళు అడ్డు వచ్చిన వాళ్ళను తిడుతూ వెళ్ళారు. ఆడపిల్లల వెంట పడుతూ వాళ్ళను అల్లరి పెట్టారు. మోటారు వాహనాల వాళ్ళు రోడ్డు దాటుతున్న పిల్లలను పట్టించుకోకుండా వేగంగా నడుపుతున్నారు. ఒకటి రెండు సార్లు ఘోర ప్రమాదాలు జరిగాయి కూడా. ఇటు వంటివే ఇంకా అనేక ఇబ్బందులను మేం ఇక్కడ ఎదుర్కొంటున్నాం. కనుక మీరు దీనిపై తక్షణమే చర్యలు

ఎదుర్కొను	सामना करना	తక్షణమే	उसी क्षण
గస్తీ	गश्त लगाना, रखवाली करना	తరఫు	तरफ, ओर से
		మనవి	बिनती
ఇట్లు	इस तरह	భవదీయుడు	विनम्र, ईमानदार

अभ्यास

I. पाठ के आधार पर निम्नलिखित प्रश्नों के उत्तर दीजिए ।

1. శాంతి నగర్ కాలనీ వాసులు, ఎలాంటి ఇబ్బందులకు గురి అవుతున్నారు?
2. మొన్నొక రోజు ఏం జరిగింది?
3. మరొక రోజు ఏం జరిగింది?
4. మోటారు వాహనాల వాళ్ళు ఏం చేస్తున్నారు?
5. చివరగా వెంకట రంగయ్య పోలీసులకు ఏమని మనవి చేసుకొన్నాడు?

II. `क' और `ख' शब्दों को सही प्रकार जोड़िए।

`क'	`ख'
ప్రకటన	బోతులు
తాగు	వాహనాలు
బంగారు	దారులు
జులాయి	దండలు
మోటారు	కుర్రాళ్ళు

III. तेलुगु में अनुवाद कीजिए ।

कोई भी दफ्तर हो, वहाँ सभीतरह के लोग होते हैं। कुछ होते हैं जो काम कम, बातें ज्यादा करते हैं। कुछ लोग फाईलों में व्यस्त रहते हैं। कुछ काम करते करते गप्पें हाँकते रहते हैं। कुछ अपने प्रमोशन के लिए अपने बॉस को मक्खन लगाने का मौका ढूँढ़ते रहते हैं। कुछ लोग एक दूसरे का मज़ाक उड़ाते रहते हैं। लेकिन कड़ी मेहनत और ईमानदारी से ही किसी व्यक्ति की उन्नति होती है। सिर्फ अपना वक्त बरबाद कर हाथ पर हाथ धरे बैठनेसे नहीं !

V. अपने शहर की किसी एक समस्या के बारे में पुलिस को एक पत्र लिखिए।

14. భావ కవులూ - అభ్యుదయ కవులు

ఇరవయ్యో శతాబ్దపు తొలి రోజుల్లో కొందరు ప్రతిభావంతులైన తెలుగు యువకులు ప్రకృతి, ప్రణయం లాంటి విషయాల పట్ల భావుకంగా ప్రతిస్పందించి గొప్ప కవిత్వం రచించారు. ఈ కవులను భావ కవులు అంటారు. వీళ్ళ కవిత్వాన్ని భావకవిత్వం అంటారు.

భావ కవులు సూర్యోదయాలూ, రంగు రంగుల సూర్యాస్తమయాలు, ఆకుపచ్చని పంటల మీద, పసుపు పచ్చని బంగారు కాంతులూ పూల పరిమళాలను నింపుకొన్న పిల్లగాలి తెమ్మెరలూ పూల మకరందాన్ని గ్రోలే సీతాకోక చిలుకలూ, మామిడి కొమ్మలకు అల్లుకొన్న మల్లెతీగ పందిరులూ, మావి చిగుళ్ళను మేసి పొంగి పాడే కోకిలమ్మల పాటలూ, వసంతాలూ హేమంతాలూ ఇలా ప్రకృతి లోని ప్రతి మధురిమనూ చూచి పసి పిల్లలలాగా కదిలి పోయారు. పరవశించి కవితలు గానం చేశారు. స్వేచ్ఛ కోసం పలవరించి అన్ని కట్టుబాట్లనూ నిరసించారు. ఊహా లోకాల్లో విహ రించి ఆ ఊహలను తీయతీయని మాటల్లోకి దించారు. తమ భావాల అలల నడకల వెంట తమ పాటల లయలను నడిపించారు. ఊహా సుందరులను ప్రేయసులుగా ఆరాధించి ఆ ప్రేయసుల నుంచి విరహానికి దుఃఖించి దుఃఖించి ఆ విషాదాన్ని కవితలుగా వినిపించారు. ఇలా వాళ్ళు తమ కవితా

గీతాలను సభలలో పాడి వినిపించి వినిపించి కావ్యగానాల సందడిని ఆంధ్ర దేశమంతటా సృష్టించారు.

రాయప్రోలు సుబ్బారావు, దేవులపల్లి వెంకటకృష్ణశాస్త్రి, దువ్వూరి రామిరెడ్డి, అడవి బాపిరాజు, నాయని సుబ్బారావు, నండూరి సుబ్బారావు, చింతాదీక్షితులు, విశ్వనాధ సత్యనారాయణ, నేదుల సత్యనారాయణ, తల్లా వజ్ఝల శివశంకరశాస్త్రి వంటి వాళ్ళు భావకవులలో ప్రసిద్ధులు. ముఖ్యంగా కృష్ణశాస్త్రిగారి పేరు భావకవిత్వానికి పర్యాయపదంగా మారిపోయింది.

"ఆకులో ఆకునై
పూవులో పూవునై
కొమ్మలో కొమ్మనై
నునుతీగ రెమ్మనై
ఈ అడవి దాగి పోనా?
ఎటులైనా ఇచటనే ఆగిపోనా?

ఆకులా దప్పిలా
చింతలా వంతలా
ఏకతను వెర్రినై
ఈ అడవి దాగిపోనా?
ఎటులైనా ఇచటనే
ఆగిపోనా?"

లాంటి వీరి కవితలు ఆంధ్రులందరికీ సుపరిచితాలు. నాయుని ఎంకి పాటలు, విశ్వనాధ కిన్నెరసాని పాటల వంటివి కూడా తెలుగు నాట ఇంటింటా తెలిసిన భావకవితలు. కృష్ణశాస్త్రి గారి దుస్తులూ వేషం భావకవికి నమూనా వేషంగా మారి పోయాయి. బెంగాలి లాల్చి తొడుగుకొని గోల్డ్ ఫ్రేం కళ్ళద్దాలు పెట్టుకొని గిరిజాలుగా పెరిగిన జుట్టు దువ్వుకుని చేతిలో కవిత్వం రాసిన కాగితం పట్టుకొని సభలో నిలబడి కవితాగానం చేయటం

అప్పట్లో యువకులందరికీ ఫ్యాషన్ అయిపోయింది.

రాను రాను ఈ రకం కవిత్వం మీద మోజు తగ్గిపోయింది. "భావకవులు నేలవిడిచి సాముచేస్తున్నారు. జీవితపు కష్టాలను చూచి భయపడి పారిపోతున్నారు. వాస్తవాలను వదిలి ఊహాలలో విహరిస్తున్నారు". అన్నారు. తరువాత తరం ఈ యువకవులు ఛందస్సులు వదిలి గేయాల్లో కవిత్వం రచించారు. కవిత్వంలో కొత్త కొత్త ప్రయోగాలు చేశారు. సమాజం లోని రకరకాల కష్టాలను, దుఃఖాలను చూచి చలించి పోయి ఆవేశంగా కవిత్వం ఆలపించారు. మాటలను ఈటెలుగా వాడి వేగంగా దూకించి తమ భావాలను సూటిగా ప్రజల గుండెల్లోకి చొప్పించారు.

ఉన్న సామాజిక వ్యవస్థను నిరసించి ఒక కొత్త సమాజాన్ని ఆకాంక్షించారు. ఈ రకం కవులను అభ్యుదయ కవులు అంటారు. వీళ్ళ కవిత్వాన్ని అభ్యుదయ కవిత్వం అంటారు. శ్రీ శ్రీ గా ప్రసిద్ధులైన శ్రీరంగం శ్రీనివాసరావు ఈ రకం కవులలో అగ్రగామి.

"మరో ప్రపంచం మరో ప్రపంచం
మరో ప్రపంచం పిలిచింది
పదండి ముందుకు పదండి
తోసుకు పోదాం పోదాం పైపైకి"

లాంటి వీరి గేయాలు బాగా ప్రసిద్ధమైనవి.

शब्दार्थ

శతాబ్దం	शताब्दी, सदी	తొలి	पहली बार

కొందరు	कोई	ప్రతిభావంతులు	प्रतिभाशाली
యువకులు	युवक		बुद्धिजीवी
ప్రకృతి	प्रकृति	ప్రణయం	प्यार, प्रणय
విషయాలు	विषय	పట్ల	उस बारे में
భావుకత	भावुकता	ప్రతిస్పందించు	प्रतिस्पंदन
కవిత్వం	कविता	రచించు	रचना करना
కవులు	रचना करनेवाले	భావకవులు	भाव कवि
భావ కవిత్వం	भावकविता	సూర్యోదయాలు	सूर्योदय
రంగురంగులు	रंगबिरंगी	సూర్యాస్తమయాలు	सूर्यास्त
ఆకుపచ్చని	हरा	పసుపుపచ్చని	हरा-भरा
కాంతులు	रोशनी	పరిమళాలు	सुगंध
	कांति	నింపుకొను	भरना
పిల్లగాలి	ठंडी हवा	తెమ్మెరలు	मन्दसमोर
మకరందం	मकरंद	గ్రోలే	चूसना
సీతాకోకచిలుకలు	तितलि(याँ)	కొమ్మలు	शाखाएँ
అల్లుకొను	फैलना	మల్లెతీగ	चमेली की
పందిరులు	पंडाल, मंडप		बेल
మావిచిగుళ్ళు	कोमल पत्ते	మేసి	हरी घास
పొంగిపాడే	खुशी से गाना	కోకిలమ్మ	कोयल
పాటలు	गीत	వసంతాలు	होली का
హేమంతాలు	हेमंत ऋतु		त्योहार
మధురిమ	माधुर्य, मधुरता		

పసిపిల్లల	बच्चे	కదలి	हिलना डुलना
పరవసించి	मौज उड़ाना	కవితలు	कविताएँ
స్వేచ్ఛ	स्वेच्छा से	పలవరించు	नींद में बाते
కట్లుబాట్లు	नियम कायदा		करना
నిరసించు	नहीं चाहिए	ఊహాలోకాలు	स्वप्न
విహరించు	विहार करना	ఊహలు	स्वप्न
భావాలు	भाव	అలలు	लहरें
నడకలు	चलना-फिरना	లయలు	छल, नाश, धोखा
నడిపించు	चलाना	ఊహాసుందరులు	स्वप्न सुन्दरियाँ
ప్రేయసులు	प्रेमी	ఆరాధించు	आराधना
విరహం	विरह	దుఃఖించు	दुखी होकर रोना
విషాదం	दुखी	వినిపించు	सुनना
గీతాలు	गीत	కావ్యగానాలు	कवितागायन
సందడి	लोगों का	సృష్టించు	सृष्टि
	शोरगुल	ప్రసిద్ధులు	प्रसिद्ध
పర్యాయపదం	पर्यायवाची पद	మారిపోయింది	बदलाव
ఆకులో ఆకునై	दल में (एक)	పూవులో పూవునై	फूल में
	दल बनेगा (हम)		फूल बनेगा (हम)
కొమ్మలో	शाखा में (एक)		स्निग्ध (चिकना-
కొమ్మనై	शाखा बनेगा(हम)		हट) का
నునుతీగ	बेल का पत्र	అడవి	जंगल
రెమ్మనై	बनेगा (हम)	దాగిపోనా	लुकाछिपी, छुपना

ఎటులైనా	कैसे भी	ఇచటనే	यहाँ ही
ఆగిపోనా	रुकना (पड़ेगा)	ఆకలా	(न) भूख
	(हम रुकेंगे)	దప్పిలా	(न) प्यास
చింతలా	(न) चिंता	వంతల	(न) हिस्सा
ఏకతను	एक कि	వెర్రినై	पागलपन जैसे
	(भूतोंकी कहानी)	సుపరిచితాలు	परिचित, जान
ఇంటింటా	हर दरवाजे पर		पहचान के
వేషం	पहनावा, पहनना	నమూనా	नमूना
మారిపోయాయి	बदलाव आये है	బెంగాలీలాల్చి	कुर्ता पाजामा
తొడుగుకొని	कपड़े पहनना	కళ్ళద్దాలు	चश्मा, ऐनक
పెట్టుకొని	रखना	గిరిజాలు	घुंघराले बाल
పెరిగిన	बढ़ना	జుట్టు	बाल
దువ్వుకుని	कंघी करना	సభలో	सभा
యువకులందరికీ	सब बच्चोंको	మోజు	आशा करना
తగ్గిపోయింది	कम होना	నేలవిడిచిసాము	जमीन छोड़कर
జీవితం	जीवन		व्यायाम (करना)
కష్టాలు	चिंताएँ,	పారిపోవు	भाग जाना
	तकलीफें	వాస్తవాలు	वास्तविकतामें
వదిలి	छोड़ देना	తరం	प्रकार
యువకులు	नौजवान कवि	ఛందస్సులు	छंद, व्याकरण
రచించు	रचना	ప్రయోగాలు	प्रयोग करना
సమాజం	समाज	చలించు	हिलना, विचलित

ఆవేశం	आवेश, जोश		होना
ఆలపించారు	सुनना	ఈటెలుగా	भाला, बरछा
వాడి	मुरझाना,	వేగంగా	तीव्र गति से
	सूख जाना	దూకించు	छलांग मारना
సూటిగా	सीधेसे, फटसे	గుండెల్లోకి	हृदयमें
	(कहना)	చొప్పించు	प्राप्त होना,
సామాజికవ్యవస్థ	सामाजिक		उचित रहना
	व्यवस्था	నిరసించు	उपेक्षा करना,
సమాజాన్ని	समाज		तिरस्कार करना
ఆకాంక్షించు	चाहना, इच्छा	అభ్యుదయం	उन्नति, उदय
	करना	అగ్రగామి	अग्रिम, अग्रसर
మరోప్రపంచం	दूसरी दुनिया	పిలిచింది	बुलाना
పదండి	हम लोग जायेंगे	ముందుకు	सामने
తోసుకు	उछलना	పోదాం	जायेंगे चलो
పైపైకి	और ऊपर	ప్రసిద్ధమైనవి	प्रसिद्ध

अभ्यास

I. पाठ के आधार पर निम्नलिखित प्रश्नों के उत्तर दीजिए ।

1. ఎవరిని భావ కవులు అంటారు?
2. ఏవి భావ కవుల కవితలు?
3. భావ కవులలో ఎవరెవరు ప్రసిద్ధులు?

4. భావకవికి నమూనా ఎవరు?

5. అభ్యుదయ కవులు ఎవరు?

II. `क' और `ख' शब्दों को सही प्रकार जोड़िए ।

`क'	`ख'
పరిమళాలు	मधुरता
పిల్లగాలి	भावुकता
మకరందం	सुगंध
మధురిమ	ठंडी ह्वा
భావుకత	मकरंद

III. तेलुगु में अनुवाद कीजिए ।

मेरी कक्षा में एक लड़का है। यह उसीकी कहानी है। वह हमेशा लड़कियों को छेड़ता था। सब लड़कियों के साथ मित्रता बढ़ाता था। वह सोचता था कि मित्रता आत्मीयता में बदल जायेगी और आत्मीयता प्यार में। लड़कियों को आकर्षित करने के लिए वह कविता करता था। सभी लड़कियाँ उसका मज़ाक उड़ाती थीं। एक बार एक लड़की ने उसकी फ़जीहत की। अब वह किसी लड़की के पीछे नहीं जायेगा।

IV. कालेज के वार्षिकोत्सव के बारे में एक छोटा लेख तेलुगु में लिखिए।

15. వార్త

వృద్ధులకు పిల్లలకూ మరిన్ని సౌకర్యాలు: జ్ఞాపకం

(కల్పిత వార్తా ప్రతినిధి)

కర్నూలు, అక్టోబరు 15: వచ్చే ఏడాదిలోగా వయో వృద్ధులకూ పసి పిల్లలకూ సౌకర్యాలు పెంచే ఐదు బృహత్పథకాలను ప్రభుత్వం ప్రవేశ పెడుతుంది. ఇక్కడి బి-క్వార్టర్సులో ఒక వయోవృద్ధుల వసతి గృహపు ప్రారంభోత్సవ సభలో పాల్గొంటూ మంత్రి శ్రీమతి జ్ఞాపకాలమ్మ ఈ సంగతి వెల్లడించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ ఆమె "దేశంలో వృద్ధుల జనాభా ముప్పై ఎనిమిది శాతం పెరిగింది. ఆ రేటున వృద్ధులకు, సౌకర్యాలు మాత్రం పెరగటం లేదు" అని వాపోయారు.

గతంలో సంక్షేమ నిధులు జనాకర్షణ పథకాలకు మళ్ళించ బడేవి. అందువల్ల అనేక సంక్షేమ కార్యక్రమాలు కాగితం మీదే ఉండిపోయేవి. ఆచరణలోకి వచ్చేవి కావు అని ఆమె అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరమే అయినా తాము సంక్షేమ రంగంలో గణనీయమైన అభివృద్ధిని సాధించగలిగామని ఆమె ఈ సందర్భంగా చెప్పుకొన్నారు.

ఇంతకుముందు వృద్ధులు తమ వృద్ధాప్య పించను కోసం రెవిన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగే వారు. కొందరు వృద్ధులు ఇటువంటి సౌక ర్యాలు తెలియక అనేక ఇబ్బందు లకు గురి అవుతుండేవారు అని ఆమె విచారం వ్య క్తం చేశారు. తాము ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలలో భాగంగా ఇకపై సంక్షేమ కార్యకర్తలే పించనుకు అర్హులైన వృద్ధులను గురిం

చి వారికి పించను వచ్చే ఏర్పాట్లు చేస్తారని, అంతే కాకుండా వృద్ధుల పించను ఆయా సమీప బ్యాం కులలో వారి వారి ఖాతాలకు ఏ నెలకా నెల జమ అయ్యే ఏర్పాట్లు కూడా చేస్తున్నా మని ఆమె విశదీకరించారు. ఈ మేరకు తాము ఇప్పటికే ఉత్తర్వు లను జారీ చేసేశామని త్వరలో ఆ ఉత్తర్వులు అమల్లోకి వచ్చేస్తాయని మంత్రి తెలియజేశారు.

"నా చిన్నతనంలో మా అమ్మమ్మా తాతయ్యల దగ్గర ఉండే దానిని, వృద్ధాప్యంలో వాళ్ళు పడ్డ కష్టాలను చూసి కదలిపోయే దానిని" అని శ్రీమతి జ్ఞాపకాలమ్మ తమ బాల్యా న్ని గుర్తు చేసుకొన్నారు. ఇటువంటి అనుభవాలే తనకు సంక్షేమ సమస్యల పట్ల అవగాహన కలిగేలా తోడ్పడ్డా యని ఆమె వివరించారు.

సభకు అధ్యక్షత వహించిన సంక్షేమశాఖ కార్యదర్శి శ్రీకరణ్ లాల్ తివారీ మాట్లాడుతూ పూర్వం గృహ స్థులు వృద్ధాప్యంలో వానప్రస్థ జీవితం గడిపేవారు. లేదా సమిష్టి కుటుం బాలలో వాళ్ళను గౌరవాదరా లతో చూచుకొనే వారు. దీనివల్ల వృద్ధులు ఒంటరితనంతో బాధప డే వారు కాదు. ఇప్పుడు సమిష్టి కుటుంబాలు నశిస్తూ ఉండడంవల్ల వృద్ధుల పరిస్థితి దయనీ యంగా తయారు అవుతూ ఉంది అని అన్నారు.

ప్రభుత్వం ఇప్పుడు ప్రవేశ పెడు తున్న కొత్త పథకాల వల్ల త్వరలో ప్రభుత్వ నిర్వహణలో జిల్లాకు పది 'వృద్ధుల పునరావాస గృహాలూ' జిల్లాకు మరో పది చిన్న పిల్లల 'అనాథ శరణాలయాలూ' ఏర్పాటు చేయబడ తాయని ఆయన తెలియజే శారు.

మొదట ఈవరెయో వృద్ధుల వసతి గృహాన్ని పట్టణంలోని కురు వృద్ధుడు భీష్మప్పచే ప్రారంబింప జేశారు. నిరాడంబరంగా జరిగిన ఈ ఉత్సవ సభకు అధికార అనధికార ప్రముఖులు అనేకులు హాజరు అయ్యారు.

స్థానిక ఎమ్మెల్యే శ్రీ ఆహ్వాన రెడ్డి సభకు స్వాగతం పలికారు. స్థానిక ఉదయ వ్యాహ్యాళి సంఘం అధ్యక్షుడు శ్రీ విహారయ్య వందన సమర్పణ చేశారు.

शब्दार्थ

ఏడాది	साल	వయోవృద్ధులు	वृद्ध
పసిపిల్లలు	छोटे बच्चे	సౌకర్యాలు	ऐशो-आराम
పెంచే	बड़ा करना	బృహత్పథకాలు	बड़ा आयोजन
ప్రవేశపెట్టు	प्रवेश करना	వసతిగృహము	आवास गृह
నిధులు	निधि	ప్రారంభోత్సవం	प्रारंभोत्सव,
పాల్గొను	भाग लेना	వెల్లడించు	बोलना
	शुरुआत	సందర్భం	संदर्भ
ముప్ఫై	अड़तीस	శాతం	प्रतिशत
ఎనిమిది		వాపోవు	रोते हुए कहना
జనాకర్షణ	लोगोंका	సంక్షేమ	संपत्ति
	आकर्षण	పథకాలు	योजनाएँ
మళ్ళించబడు	बदलना	అందువల్ల	इसलिए
కార్యక్రమాలు	कार्यक्रम	ఆచరణ	आचरण
అధికారం	अधिकार	సంవత్సరము	साल
రంగంలో	क्षेत्र में रंग के	గణనీయమైన	गणनीय
	बारे में	అభివృద్ధి	अभिवृद्धि
సాధించగలి	तकलीफ़ उठा-	ఇంతకు	अभी तक
గాము	कर पूरा करना	వృద్ధాప్య	वृद्धावस्था की
చుట్టూతిరుగు	गोल घूमना	పించను	पेन्शन करना

ఇటువంటి	ऐसा, ऐसी, ऐसे	ఇబ్బందులు	कष्ट, तकलीफ़
గురి	लक्ष्य, निशान,	విచారం	विचार
	ध्यान	వ్యక్తం	सूचित करना
అర్హులైన	योग्य	గుర్తించి	पहचानना
ఏర్పాట్లు	व्यवस्थाआ	అయాప్రాంతాలు	वह जगह
సమీప	समीप, पास	ఖాతాలు	हिसाब
జమ	जमा करना	ఏనెలకానెల	पूरा महीना
విశదీకరించు	समझाना	ఈమేరకు	के अनुसार
ఉత్తర్వులు	ऑफ़िस के	అమల్లోకి వచ్చు	लागू होना
	कागज़ पत्र		
వచ్చేస్తాయని	वापस आते है।	చిన్నతనం	बचपन
కదిలిపోవు	हिलना	బాల్యం	बाल्यकाल
గుర్తుచేసుకోను	याद करना	అనుభవాలు	अनुभव
సమస్య	समस्या	కలిగేలా	हो सकता जैसे
తోడ్పడ్డాయి	मदद करना	విశదీకరించు	स्पष्ट रूप से
అధ్యక్షత	अध्यक्षता करना		कहना
వహించు		సంక్షేమ శాఖ	समाज सेवी
కార్యదర్శి	कार्यदर्शी		शाखा
పూర్వం	पीछे, पहले	గృహస్థులు	गृहस्थ
వానప్రస్థ	वानप्रस्थ जीवन	గడిపేవారు	समय व्यतीत
జీవితం			करना

సమిష్టి	एकसाथ, एकमत	కుటుంబాలు	परिवार
		నశిస్తూ	नाश
పరిస్థితి	परिस्थिति	దయనీయం	दयनीय
తయారు	तैयार	అవుతూ	हो रहा है
త్వరలో	तुरंत	నిర్వహణ	निर्वाह
పునరావాసం	पुनरावास	అనాధ	अनाथ
శరణాలయలు	अनाथाश्रम	నిరాడంబరం	सीधा सादा
ఉత్సవసభ	उत्सव सभा	అధికార	अधिकार
అనధికార	अनाधिकार	ప్రముఖులు	प्रमुख
అనేకులు	अनेक	హాజరు	हाज़िर
స్థానిక	स्थानिक,स्थायी	వందనసమర్పణ	वंदना करना

अभ्यास

I. पाठ के आधार पर निम्नलिखित प्रश्नों के उत्तर दीजिए ।

1. ప్రభుత్వం ఎవరి కోసం బృహత్పథకాలను ప్రవేశ పెడుతున్నది?
2. ఏ సందర్భంగా మంత్రి శ్రీమతి జ్ఞాపకాలమ్మ ఈ సంగతి వెల్లడించారు?
3. మంత్రి ఏమని వాపోయారు?
4. వృద్ధులకు ప్రభుత్వం కల్పిస్తోన్న సౌకర్యం గురించి మంత్రి ఏమని విశదీకరించారు?

II. `क' और `ख' शब्दों को सही प्रकार जोड़िए।

`क'	`ख'
అధికారం	प्रमुख
అభివృద్ధి	अभागिन
హాజరు	अधिकार
అనాథ	अभिवृद्धि
ప్రముఖులు	हाज़िर

III. तेलुगु में अनुवाद कीजिए ।

जमाने के साथ साथ लोग भी बदलते रहते हैं। पिछली पीढ़ी को पुराने जमानेकी पीढ़ी में गिना जाता है। पुरानी पीढ़ी के लोगोंको हमेशा यह कहते सुना जाता है कि - हमारे जमानेमें ऐसा था, हमारे जमानेमें वैसा था। हम ऐसा करते थे। साथ ही साथ वे नई पीढ़ी के लोगों को कोसते रहते हैं। और नई पीढ़ी जमानेके साथ साथ बदलती रहती है। कालांतर के बाद वह नई पीढ़ी भी पुरानी पीढ़ी में गिनी जाती है। इस तरह जमाने का कालचक्र चलता रहता है।

IV. अपनी भाषा के समाचार पत्र में से एक समाचार चुनकर तेलुगु में अपने वाक्यों मे एक रिपोर्ट लिखिए।

16. తెలుగు పండుగలు

పండుగ వస్తే పిల్లలకూ పెద్దలకూ అందరికీ ఒకటే సంబరం. కొత్త బట్టలు కుట్టుకుంటాం అనీ, పిండి వంటలు తింటాం అనీ, బంధువుల ఇంటికి వెళతాం అనీ పిల్లలకు సంతోషం. తమ చుట్టూ ఆ రోజు అందరూ ఆనందంతో కళకళలాడుతూ కనబడితే చూసి పిల్లలు మురిసి పోతారు. రోజూ ఉన్న రోకటి పాట జీవితంలో నుంచి ఒకటి రెండు రోజులు బయటపడగలిగితే చాలు అని ఎదురు చూసే పెద్దలు పండుగ వస్తే నలుగురితో పాటు కనీసం ఆ రెండు రోజులైనా సంతోషంగా ఉండవచ్చు అని సంబర పడతారు. అసలు ఒక విధంగా పండుగ అంటేనే నలుగురితో కలిసి సంతోషాన్ని పంచుకోవడం అని అర్థం. మనుషులు అందరికీ ఉండే, సమిష్టిగా వేడుక చేసుకోవాలనే, కోరికే ప్రపంచమంతటా జరిగే పండుగల వెనుక ఉన్న మూల సూత్రం.

భారతీయుల పండుగలలో ఉండే మరో విశేషం ఏమిటంటే, ఈ పండుగలలో మనుషులతోనే కాదు ప్రకృతితో కూడా సంతోషాన్ని పంచుకోవడం కనపడుతుంది. ప్రకృతి పులకిస్తే దానిలో భాగమైన సకల జీవ జాలమూ పులకిస్తుంది. మనిషి మనసు ప్రకృతి నుంచి దూరం కాకపోతే మనిషి కూడా ఈ ఆనందంలో పాలు పంచుకొంటాడు. తెలుగు వాళ్ళు జరుపుకొనే ఉగాది, సంక్రాంతి పండుగలలో ఈ విషయం స్పష్టమౌతుంది.

ఉగాది అంటే సంవత్సరారంభం. అన్ని చోట్లా ఏదో ఒక రకం సంవత్సరారంభపు పండుగ ఉంటుంది. అయితే తెలుగువాళ్ళ సంవత్సరాది భారతదేశంలో వసంత ఋతువు ఆరంభం అయ్యే రోజే. తెలుగు వాళ్ళు కాలగణనంలో చాంద్రమానపు లెక్కలు అనుసరిస్తారు. మాఘ ఫాల్గుణ మాసాలు శిశిర ఋతువు. ఉగాదితో శిశిర ఋతువు ముగుస్తుంది. చైత్ర, వైశాఖ మాసాలు వసంత ఋతువు. చైత్ర శుద్ధ పాడ్యమి రోజుననే, అంటే వసంత ఋతువు మొదలయ్యే రోజే ఉగాది పండుగ.

ఈ పండుగ రోజున చేదుగా ఉండే వేపపూత, వగరుగా ఉండే మామిడి పిందెలు, తీయగా ఉండే కొత్త బెల్లం, పుల్లగా ఉండే కొత్త చింతపండు, కారంగా ఉండే మిరియాలతో ఉప్పు కలిపి ఒక పచ్చడి చేస్తారు. దీన్ని ఉగాది పచ్చడి అంటారు. సంవత్సరాన్ని భగవంతుడుగా పూజ చేసి ఈ పచ్చడి ప్రసాదంగా తింటారు. ఈ పచ్చడి తింటే జీవితంలోని షడ్రుచులూ తెలుస్తాయని పెద్దలు అంటారు. ఈ రోజున సంతోషిస్తే సంవత్సరమంతా సంతోషిస్తూ ఉంటాం. ఈ రోజున దుఃఖిస్తే, సంవత్సరమంతా దుఃఖిస్తాం అని ఈ రోజున అందరూ సంతోషంగా ఉండే ప్రయత్నమే చేస్తారు. ఈ రోజున పంచాంగ శ్రవణం చేసి దేశానికి తమకూ సంవత్సర ఫలాలు తెలుసుకొంటారు.

సంక్రాంతి ప్రకృతి పండుగే కాక పంటల పండుగ కూడా. ముఖ్యంగా రైతుల పండుగ. ఈ పండుగ. పూర్తి పేరు మకర

సంక్రాంతి. అంటే సూర్యుడు దక్షిణాయనం పూర్తి చేసి మకరరాశిలోకి ప్రవేశిస్తూ ఉత్తరాయణం ప్రారంభించే రోజు అన్నమాట. ఈ పండుగ ప్రతి సంవత్సరం జనవరి 14 వ తేదీన వస్తుంది. సంక్రాంతికి ముందురోజున భోగిపండుగ, తరువాతి రోజున కనుము జరుపుకొంటారు రైతులు. సంక్రాంతి నాటికి రైతులకు పంటలు చేతికి వస్తాయి. ఇంటినిండా గాదెలలో ధాన్యం కళకళలాడుతూ ఉంటే ఏ రైతు మాత్రం పొంగిపోడు!

సంక్రాంతి రోజులు గడగడ వణికించే చలి రోజులు. భోగిరోజున, తెల్లవారు ఝామున వేసే చలి మంటలలో, ఇంట్లో ఉన్న పాత వస్తువులూ, గడ్డీ గాదం వేసి తగులబెడతారు. ఈ మంటలను భోగి మంటలు అంటారు. ఇంట్లో చిన్న పిల్లలు ఉంటే ఆ రోజున రేగిపళ్ళూ, చెరకు ముక్కల వంటి ఆ ఋతువులో లభించే పళ్ళతో పిల్లలకు అభిషేకం చేసే వేడుక ఒకటి ఉంది. దీన్ని భోగి పళ్ళు పోయడం అంటారు. సంక్రాంతి రోజున సంకురుమయ్య అనే పేరుతో సూర్యుడిని పూజించి పొంగలి వండి తింటారు. కనుమును ప్రత్యేకంగా రైతులే జరుపుకొంటారు. కొత్తధాన్యంతో ఆరోజున వంటలు వండుకుంటారు. పశువులను అలంకరించి పూజిస్తారు.

शब्दार्थ

సంబరం	हर्ष से, आनंदोत्सव	కట్టుకుంటాం	पहनना
పిండివంటలు	आटे से बनी मिठाई	బంధువు	रिश्तेदार

ఆనందం	आनंद	కళకళలాడుతూ	अच्छा वाला
మురిసిపోవు	फुला न समाना	రోకటిపాట	कूटाई करते
అలకరించి	सजना		वक्त गाए
పంచుకోవడం	बाँटना, भाग करना		जानेवाले गीत
సమిష్టి	समस्त, सारा	వేడుక	विनोद, मनो-
మూలసూత్రం	मूल सूत्र		रंजन
పులకిస్తే	रोमांचित करना,	సకల	सब
	पुलकित करना	జీవజాలము	जीवजंतु
స్పష్టపడు	स्पष्ट करना	ఉగాది	उगादि त्योहार
సంవత్సరా	संवत का आरंभ	ఋతువు	ऋतुएँ
రంభం	(नए साल की	మాఘం	माघ का महीना
	शुरुआत)	ఫాల్గుణం	फागुन का
మాసాలు	महीने		महीना
ముగుస్తుంది	अंत होना	చైత్రం	चैत्र का महीना
వైశాఖ	बैसाख का महीना	చైత్రశుద్ధ	चैत्र शुद्ध
చేదుగా	कड़वा	పాడ్యమి	प्रतिपदा
వేపపూత	नीम के पेड़के	వగరు	कसैलापन
	फूल	మామిడి పిందెలు	छोटे छोटे आम
కొత్తబెల్లం	नया गुड़	పుల్లగా	खट्टा
కారం	तीखा, तेज	మిరియాలు	काली मिर्च
ఉప్పు	नमक	పచ్చడి	चटनी

పూజ	पूजा	ప్రసాదం	प्रसाद
షడ్రుచులు	छह प्रकारके स्वाद	పంచాంగశ్రవణం	पंचाग सुनना
సంవత్సర	साल भर का	సూర్యుడు	सूर्य
ఫలాలు	परिणाम	దక్షిణాయనం	दक्षिणायन
ఉత్తరాయణం	उत्तरायण	కనుము	संक्रांति का
ఇంటినిండా	घर भरकर		तीसरा दिन)
గాదెలు	कहावत	ధాన్యం	अनाज
కళకళలాడుతు	खुशीसे रहना	పొంగిపోవు	उफान, उबाला
గడగడ	भय से काँपना	వణికించు	ठंड से काँपना
చలిరోజులు	ठंड का मौसम, जाड़े का मौसम	తెల్లవారు ఝామున	भोर के समय
చలిమంటలు	सर्दी को भगा देने का सुलगाना ज्वाला	పాతవస్తువు	पुरानी (सामान) चीज़ें
గడ్డిగాదం	घास	వేసి	बिछाना
తగలబెట్టు	जलाना	మంటలు	जलना
భోగిమంటలు	भोगी की ज्वाला	రేగిపళ్ళూ	बेर
చెరుకుముక్కలు	गन्ना	పశువులు	जानवर

अभ्यास

I. पाठ के आधार पर निम्नलिखित प्रश्नों के उत्तर दीजिए।

1. పండుగ వస్తే పిల్లలు ఎలా సంతోషపడతారు?
2. పండుగ వస్తే పెద్దలు ఎలా సంబర పడతారు?

3. భారతీయుల పండుగలలో ఉండే విశేషం ఏమిటి?
4. ఉగాది పండుగ రోజున ఏం చేస్తారు?
5. సంక్రాంతి పండుగ ఎప్పుడు వస్తుంది?

II. `क' और `ख' शब्दों को सही प्रकार जोड़िए।

`क'	`ख'
వేపపూత	తీపి
మామిడిపిందె	కారం
కొత్త చింత పండు	చేదు
మిరియం	వగరు
కొత్త బెల్లం	పులుపు

III. तेलुगु में अनुवाद कीजिए।

क्यों भई रमा, त्योहार की तैयारी कर रही हो? क्यों नहीं करोगी? शादी के बाद तुम यह त्योहार पहली बार मनाने जा रही हो न? इसलिए इतनी भागदौड़ करती जा रही हो। चीज़ें ख़रीदती जा रही हो! कल सबेरे ही तुम मेरे साथ फूल, पत्ते ख़रीदने आओगी ? बहुत से फूल ख़रीदकर लाएँगे। फूलों से आँगन, द्वार आदि सजाएँगे । क्या क्या चीज़ें तुम बनाओगी ज़रा बताओ ?

IV. दीपावली त्योहार के बारे में दस वाक्य तेलुगु में लिखिए।

17. మిత్రుని ఉత్తరం

మచిలీపట్నం
తేది: 28.9.2000

ప్రియమైన మల్లేశ్,

ఉభయకుశలోపరి. నువ్వు 18.9.2000 న రాసిన ఉత్తరం చేరి సంగతులు తెలిశాయి. నువ్వు సొంతంగా పరిశ్రమ ప్రారంభిస్తున్నావని రాశావు. చాలా సంతోషం. నువ్వు ఈ కొత్త ప్రయత్నంలో తప్పక విజయం సాధించగలవని నా ఆకాంక్ష.

నువ్వు ఎవరైనా చురుకైన కుర్రవాడు ఉంటే పంపించమని రాశావు. ఈ విషయం నువ్వు కొంచము ముందుగా రాసి ఉంటే నేను మా రెండవ అబ్బాయినే పంపించి ఉండే వాడిని. వాడు పదిరోజుల కిందటే ఒక కంపెనీలో చేరాడు. అయినా పరవాలేదు. ఈ రోజుల్లో చాలా మంది తెలివైన, దక్షతగల కుర్రవాళ్ళు తమ ప్రతిభను ప్రదర్శించే అవకాశం కోసం ఎదురు చూస్తున్నారు.

ఉదాహరణకు ఇక్కడ మా అబ్బాయి స్నేహితుడు స్ఫూర్తికుమార్ అని ఉన్నాడు. అతను అంటూ ఉంటాడు. "అంకుల్ నాకు కొత్తగా కంపెనీని పైకితెచ్చే అవకాశం రానివ్వండి. నేను

అద్భుతాలు చేసి చూపిస్తాను" అని మనం అటువంటి యువరక్తానికి అవకాశం ఇచ్చి చూడవచ్చు. అతనికి నేను నీ అడ్రస్ రాసి ఇస్తాను. అతను నీ దగ్గరికి వచ్చేవారంలో వస్తాడు. నువ్వు అతనితో మాట్లాడి చూడు. నీకు అతని దక్షత మీద నమ్మకం కుదిరితే నువ్వు అతన్ని నియమించుకోవచ్చు.

నువ్వు ఫ్యాక్టరీ భవనం కట్టించే పనిలో తీరిక లేకుండా ఉన్నావని రాశావు. పని ఎంతవరకు వచ్చింది? ప్లాను ఎవరు గీశారు? నన్ను నువ్వు అడిగి ఉంటే నేను ప్లాను వేసి ఇచ్చేవాడిని కదా! నువ్వు కొంత డబ్బులు మిగుల్చుకోగలిగే వాడివి. అసలు నీకు నీ స్నేహితుడు కూడా ఇంజనీయరే, వాడు నీకు సహాయం చేయగలడు అని గుర్తు ఉన్నదా! నేను ఇప్పుడు రోడ్లు వేసే శాఖలో ఉన్నానని నాకు ఆ పని మాత్రమే తెలుసుననుకున్నావా? పోనీలే ఇక మీదటైనా నువ్వు కట్టించాల్సినవి ఏవైనా ఉంటే నువ్వు సలహా అడగాల్సిన మిత్రుడు ఒకడు ఈ మచిలీ పట్నంలో ఉన్నాడని వాడికీ ఏదో కొంత ప్లానులు గీయడం వగైరా తెలుసును అని గుర్తుపెట్టుకో.

ఇంకా ఏమిటి విశేషాలు?

నువ్వు ఒకసారి మీ ఆవిడని తీసుకుని ఇక్కడికి వచ్చి ఉంటే బాగా ఉండేది. వీలు చూసుకుని త్వరలో ఒకసారి రా.

మా చెల్లాయికి నమస్కారాలు, చిరంజీవులు పిల్లలందరికీ నా ఆశీస్సులు తెలియ చేయగలవు.

ఇంతే సంగతులు,

ప్రేమతో,
నీ మిత్రుడు,
శ్రీనివాసరావు

చిరునామా;
శ్రీ పూసల మల్లేశ్వరావు
ఇంటి నెం. 608, మెట్టవారివీధి
మూడవ లైను, విజయనగరం

शब्दार्थ

మిత్రుడు	मित्र, दोस्त	ఉభయకుశలోపరి	दोनों का भला होना
పరిశ్రమ	उद्योग, धंधा, मेहनत	ప్రారంభించు	शुरू करना
ప్రయత్నం	प्रयत्न, कोशिश	విజయం	विजय
సాధించు	सफलता	కుర్రవాడు	छोटा
పంపించు	भेजना	విషయం	विषय
తెలివైన	होशियार, बुद्धिमान	దక్షతగల	योग्यता, कुशलता
ప్రతిభ	प्रतिभा, बुद्धि		
ప్రదర్శించు	प्रदर्शन करना	పైకి తెచ్చు	उठाना

యువరక్తం	नया खून (युवक)	కుదురు	अच्छी तरह, ठीक से
నియమించు	नियुक्ति		
భవనం	इमारत	తీరిక	फुर्सत
అడుగు	पूछो	మిగుల్చుకొను	बचाना
సహాయం	मदद	గుర్తు	पहचान, प्रतीक
శాఖ	शाखाएँ	పోనీలే	जाने दो
ఇకమీదట	इसके बाद	సలహా	सलाह, उपदेश
ఒకడు	अकेला	కొంత	थोड़ा
గీయడం	खींचना (चित्र)	వగైరా	वगैरा
వీలు	फुर्सत के समय में	త్వరలో	जल्दी
ఒకసారి	एक बार	చెల్లాయి	छोटी बहन
చిరంజీవులు	चिरंजीवी, चिरायु	ఆశీస్సులు	आशीष, आशीर्वाद
ప్రేమ	प्रेम, प्यार		
మూడవ	तीसरा		

अभ्यास

I. पाठ के आधार पर निम्नलिखित प्रश्नों के उत्तर दीजिए ।

1. మల్లేశ్వరరావుకు శ్రీనివాసరావు ఎందుకు అభినందనలు తెలిపాడు?
2. చురుకైన కుర్రాడిని పంపించమని మిత్రుడు రాసినందుకు శ్రీనివాసరావు ఏమని సమాధానం రాశాడు?

3. శ్రీనివాసరావు ఎవరికి అవకాశం ఇవ్వవచ్చని చెప్పాడు?
4. శ్రీనివాసరావు ఎందుకు బాధను వ్యక్తం చేశాడు?
5. తన మిత్రునికి శ్రీనివాసరావు ఏమని గుర్తు చేశాడు?

II. `क' और `ख' शब्दों को सही प्रकार जोड़िए।

`क'	`ख'
మిత్రుడు	सलाह
ప్రతిభ	फ़ुर्सत
విజయం	मित्र
తీరిక	प्रतिभा
సలహా	विजय

III. तेलुगु में अनुवाद कीजिए।

मैं कई सालोंसे अपना खुद का मकान बनानेका सपना देख रहा था। और यही बात हक़ीक़त में बदल रही है। मैं मकान बना रहा हूँ। मकान बनाते वक्त कई मुश्किलों आ रही है। इन मुश्किलों का सामना करना ही होगा। अभी तो काफ़ी काम बाक़ी है। इसलिए तो कहते हैं - मकान बनाकर देखो और शादी करके देखो।

IV. अपने मित्र को किसी विषय / समाचार के बारे में एक पत्र तेलुगु में लिखिए।

18. వచన కవిత్వం

"కవిత్వం ఒక ఆల్కెమీ. దాని రహస్యం కవికే తెలుసు" అంటారు తెలుగు వచన కవుల్లో అగ్రగామి అయిన దేవరకొండ బాలగంగాధర తిలక్. ఈ మాట అనడంలో ఆయన ఉద్దేశ్యం కవిత్వం చెప్పడం ఏమంత సులభమేమి కాదు అని. నిజమే! పైగా ఈ మాట వచన కవిత్వానికి మరింత బాగా వర్తిస్తుంది. వచన కవిత్వం అంటే ఛందస్సులలో కాని గేయాలలోకాని కాక మనం మాట్లాడే మామూలు మాటల్లో రాయబడే కవిత్వం అని అర్థం. భావకవులు ఆధునిక కవిత్వం రాసినా ఛందస్సులలోనే అంటే పద్యాలలోనే రాశారు. అభ్యుదయ, కవిత్వం కూడా చాలా వరకు గేయాలలోనే రచించబడింది. పద్యాలకు, గేయాలకూ సౌష్ఠవమైన నియతమైన లయ ఒకటి ఉంటుంది. అలా నియతమైన లయ లేకుండా నిత్య వ్యవహార భాషలో రచించబడే కవిత్వం వచన కవిత్వం అన్నమాట. ఒక పక్క ఈ వ్యావహారిక భాషను వాడుతూ అన్ని విధాలైన అలంకారాలను ఆడంబరాలను వదిలిపెట్టి కవిత్వం చెప్పడం నిజానికి కత్తి మీద సాములాంటిది. తిలక్, కుందుర్తి, అజంతా లాంటి వచనకవులు ఈ అసిధారావ్రతాన్ని విజయవంతంగా నిర్వహించి వచన కవిత్వపు గొప్పదనాన్ని నిరూపించగలిగారు.

ఉదాహరణకు తిలక్ రచించిన పై వచన కవితా పంక్తే తీసుకోండి. దీనిలో 'కవిత్వం ఒక ఆల్కెమీ: దాని రహస్యం కవికే తెలుసు'. అనే రెండు చిన్న చిన్న మామూలు వాక్యాలు ఉన్నాయి. అయితే ఈ రెండు వాక్యాల్లోనూ ఎంత అర్థం ఇమిడ్చగలిగాడు కవి! ఆల్కెమీ అనేది ఇంగ్లీషు మాట. మనం ప్రతి నిత్యం మాట్లాడుతూ ఇట్లాగే ఇంగ్లీషు మాటలు వాడేస్తూ ఉంటాం. ఇలా చేసి కవి తన భాషకు సహజత్వాన్ని సాధించి పెట్టాడు. ఆల్కెమీ అంటే రసవాదం లేదా చెట్ల పసర్లూ తీసి ఇంకా ఏవో రసాలు కలిపి బంగారు తయారు చేసే విద్య.

కవిత్వం ఒక రసవాదం అంటే కవి రసవాదిలా మనకు కనపడతారు. ఏవేవో మాటలూ, భావాలూ, అనుభూతులూ, అన్నీ తెచ్చి మాటలలో అల్లుతూ కవికూడా ఒక అద్భుతం చేస్తున్నాడు. ఏఏ పదార్థాలను ఏఏ మోతాదుల్లో కలిపితే బంగారం వస్తుందో రసవాదంలో రహస్యం. అట్లాగే ఏ మాటను ఏ అర్థంలో ఎలా వాడితే కవిత్వం పుడుతుందో కవిత్వ విద్యలోని రహస్యం. బంగారు తయారు చేసే రహస్యం రసవాదులకు మాత్రమే తెలుసు. అలాగే కవిత్వం సృష్టించే రహస్యం కవికి మాత్రమే తెలుసు అని అర్థం.

కుందుర్తి "నగరంలో వాన", "చెట్లు కూలుతున్న దృశ్యం" లాంటి వచన కవితా సంకలనాలు చక్కని వచన కవితలు. 1989 సంవత్సరానికి జ్ఞాన పీఠ అవార్డు గ్రహీత డా.సి.నారాయణ రెడ్డిగారు వచన కవిత్వాన్ని అన్ని ధోరణుల్లోనూ ప్రయోగాలు చేశారు.

ఇంకా ఎందరో తెలుగులో వచన కవితలు రచించి వచన కవిత్వానికే వన్నె తెచ్చారు.

शब्दार्थ

ఆల్కెమీ	एक रासायनिक	రహస్యం	राज़, रहस्य
	पदार्थ (क्षार)	వచనకవులు	कवि का कथन
అగ్రగామి	अग्रसर, आगे	అనడం	बोलचाल
ఉద్దేశ్యం	उद्देश्य, हेतु	సులభము	सुलभ, आसान
నిజమే	सही में, सच में	వర్తిస్తుంది	लागू होना
ఛందస్సు	छंद	అభ్యుదయ	उन्नति, प्रगति
రచించబడింది	उनके द्वारा रची गई	సౌష్ఠవమైన	पूर्ण, पूर्णरूपसे
నియతమైన	नियमित, शासित	లయ	लय, नाश
నిత్యవ్యవహార	बोलचाल की भाषा,	వచనకవిత్వం	वचन कविता
భాష	व्यवहारिक भाषा	అన్నమాట	बोलने की भाषा
ఆడంబరాలు	सब तरह की	కత్తిమీదసాము	तलवार की धार
	सुविधाएँ, ठाठ बाट		के नीचे (न
అసిధారావ్రతము	बिना रुके व्रत करना		इधर न उधर)
విజయవంతము	विजय पानेवाला		कहावत
నిర్వహించు	पालन करना,	గొప్పదనము	ऊँचे दर्जे का
	निर्वाह करना	నిరూపించగ	सिद्ध करना
కవితాపంక్తి	कविता की वाक्य	లుగు	

మామూలు	साधारण	ఇమడ్చగలుగు	भरना,जम जाना
వాక్యాలు	पंक्तियाँ	ప్రతినిత్యం	हर रोज़
	प्राप्त करना	సహజత్వం	स्वाभाविक,
సాధించి	काम साधना,		सहज
రసవాదం	रसभरी चर्चा, रसीली	చెట్లపసర్లు	पेड़ों का रस, हरापन
రసాలు	अर्क, सारे	సాధ్యము	मुमकिन, बस में होना।
రసవాది	रसवादी कवि		
అల్లుతూ	बुनना	పదార్థాలు	खनिज पदार्थ,
కూలుతున్న	गिरना (पेड़)	వన్నె	रंग, कांति
దృశ్యం	दृश्य	ధోరణులు	ढंग, पद्धति, शैली

अभ्यास

I. पाठ के आधार पर निम्नलिखित प्रश्नों के उत्तर दीजिए।

1. కవిత్వం ఒక ఆల్కెమీ .... అని ఎవరన్నారు?
2. వచన కవిత్వం అంటే ఏమిటి?
3. వచన కవిత్వం గొప్పదనాన్ని ఎవరు నిరూపించగలిగారు?
4. "కవిత్వం ఒక రసవాదం" ఎలా అవుతుంది?
5. వచన కవిత్వం పై వివిధ ప్రయోగాలు చేసింది ఎవరు?

II. `क' और `ख' शब्दों को सही प्रकार जोड़िए।

`क'	`ख'
లయ	दृश्य
పసరు	कांति
రసవాది	लय
దృశ్యం	रस
వన్నె	रसवादी

III. तेलुगु में अनुवाद कीजिए।

आजकल अच्छे अच्छे उपन्यासोंका दूसरी भाषाओंमें अनुवाद किया जा रहा है। मैं ऐसे कई उपन्यास पढ़ चुकी हूँ जिसका मेरी मातृभाषा में अनुवाद किया गया है। ऐसे अनुवाद किए उपन्यासों को पढ़ने से हमें उन भाषा के लोगों के आचार विचार, रीति-रिवाज, संस्कृति के बारे में जानकारी मिलती है। कई लोग मानते हैं कि, अनुवाद करनेवाला कितनी भी सच्चाई, ईमानदारी से अनुवाद करे तब भी वह मूल प्रति का हूबहू अनुवाद नहीं कर सकता।

IV. अपनी भाषा में पढ़े हुए एक उपन्यास के बारे में एक छोटा लेख तेलुगु में लिखिए।

19. ప్రసంగం

గౌరవనీయులైన సభాధ్యక్షులు భారీ పరిశ్రమల మంత్రి శ్రీ పర్వతయ్యగారికి, ప్రసిద్ధ పారిశ్రామికవేత్త, సంఘసేవకులు శ్రీ స్వాహారావుగారికి, వేదికనలంకరించిన ఇతర పెద్దలు, సభాసదులందరికీ శతకోటివందనాలు.

సోదర సోదరీమణులారా!

ఈ రోజు నా జీవితంలో ఎంతో శుభదినం. చాలా ఏళ్ళ తరువాత నా సొంత నియోజకవర్గానికి నేను వచ్చే అవకాశం లభించింది. నాశ్రేయోభిలాషులైన మీ అందరి ఎదురుగా మంత్రిగా నేను ఈ రోజు మాట్లాడగలుగుతున్నానని నాకు ఎంతైనా ఆనందంగా ఉన్నది.

ఇది ఎంతో మహత్తరమైన రోజు. శ్రీ పర్వతయ్యగారు శ్రీ స్వాహారావుగారు వంటి పెద్దలు మన గ్రామానికి విచ్చేశారు. ఇక్కడి ఈ యొక్క కొయ్య బొమ్మల ఉత్పత్తి కేంద్రాన్ని కొద్దిసేపటి కిందట మన యొక్క గ్రామపెద్ద శ్రీ బొమ్మయ్యగారు ప్రారంభించారు.

మన దేశంలో ఎనభై శాతం ప్రజలు గ్రామాల్లో నివసిస్తున్నారు. అందువల్ల ఏ రోజునైతే గ్రామాలు అభివృద్ధి చెందుతాయో ఆ రోజునే దేశం అభివృద్ధి చెందుతుంది. మహాత్మా

గాంధీ అన్నారు, "గ్రామ స్వరాజ్యమే దేశ స్వరాజ్యం" అని. అందువల్ల నేను మీ అందరికీ ఈ సందర్భంగా మనవి చేసేదేమిటంటే ముఖ్యంగా ఇది ఒక చారిత్రక ఘట్టం. గాంధీగారు ఎటువంటి గ్రామ సౌభాగ్యం గురించి కలలు గన్నారో దానిని మనం ఈ రోజున నిజం చేస్తున్నాం. నేను ఏ రోజునైతే ఈ యొక్క కుటీర పరిశ్రమల మంత్రిగా పదవిని చేపట్టానో ఆ రోజునే నేను ముఖ్యమంత్రిగారితో విన్నవించడం జరిగింది. "అయ్యా! మా కొమ్మపల్లి గ్రామంలో చాలామంది బీద కొయ్య బొమ్మల కళాకారులు ఉన్నారు. వాళ్ళందరినీ మనం ప్రోత్సహించాలి" అని వెంటనే మన గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు పాకయ్యగారూ, మీరు మనరాష్ట్ర అభివృద్ధి కోసం ఏ పనులు చేసినా వాటికి నా ప్రోత్సాహం తప్పక ఉంటుంది. అని నా వెన్ను తట్టారు. వెంటనే మేము ఉత్తర్వులు జారీ చేయించడం జరిగింది. "రాష్ట్రంలో ఎవరైతే బీద చేతికళల పనివారు పోషణ లేకుండా ఉన్నారో వారందరికీ నెలకి కొంత స్థిరమైన ఆదాయం ఏర్పాటు చేయడం జరగాలి. ఎక్కడెక్కడైతే ఈ కళాకారులు పెద్దసంఖ్యలో ఉన్నారో అక్కడంతా ప్రభుత్వ యాజమాన్యం కింద ఒక హస్తకళల కేంద్రాన్ని ప్రారంభించడం జరగాలి అని. దీని వల్ల రాష్ట్రంలో హస్తకళల నైపుణ్యం ఏదైతే ఉన్నదో అదంతా కూడా ఒక ఉపయోగకరమైన పద్ధతిలో వ్యవస్థీకరించడం జరుగుతుంది. అటు కళాకారులకు ఇటు దేశానికీ కూడా ఎంతో గొప్ప ప్రయోజనం కలుగుతుంది.

మన మంత్రి పర్వతయ్యగారికి తెలుసు. మన శ్రీ స్వాహారావుగారు ఎగుమతి దిగుమతుల వ్యాపారం చేస్తారు. వారికి కూడ తెలుసు. మన దేశం ఏవైతే ఎగుమతులు ఈ రోజు చేస్తున్నదో వాటిల్లో హస్తకళల ఉత్పత్తులు ప్రధాన పాత్ర వహిస్తున్నాయి. అంటే నేను మనవి చేసేదేమిటంటే ఒక విధంగా ఈ రోజు దేశాన్ని ఈ యొక్క హస్త కళాకారులే నడిపించడం జరుగుతోంది అంటే అతిశయోక్తి కాదు. ఎవరైతే ఈ దేశానికి ఈ విధంగా తోడ్పడుతున్నారో ఆ యొక్క కళాకారులు ఈ విధంగా బీదరికంలో మగ్గిపోవడం నాకు చాలా బాధ కలిగిస్తున్నది. మా పరిపాలనా కాలంలో మాత్రం ఏమి చేస్తే ఈ యొక్కకుటీర పరిశ్రమలు ముందుకు వస్తాయో అదంతా చేయడం జరుగుతుందని నేను ఈ సందర్భంగా హామీ ఇస్తున్నాను.

జైహింద్! జై హింద్! జై హింద్!

शब्दार्थ

సభాధ్యక్షులు	सभाध्यक्ष	భారీపరిశ్రమలు	बड़े पैमाने पर उद्योग
పారిశ్రామికవేత్త	कर्मचारी		
సంఘసేవకులు	समाज सेवक	వేదిక	वेदिका, वेदी
సభాసదులు	सभासद	శతకోటివందనాలు	शतकोटिवंदन
సోదరసోదరీ మణులు	भाई बहन	శుభదినం	शुभ दिन
		నియోజక వర్గం	नियोजक वर्ग

శ్రేయోభిలాషులు	दूसरेका कल्याण होनेकी कामना करना	మహత్తరమైన	अधिकतर
		విచ్చేశారు	वे आ गए
		కొయ్యబొమ్మలు	लकड़ी के खिलौने
నివసించు	निवास करना		
గ్రామస్వరాజ్యము	गाँव का स्वराज्य	దేశస్వరాజ్యము	देशका स्वराज्य
చారిత్రకఘట్టం	ऐतिहासिक घटना	సౌభాగ్యం	सौभाग्य
కుటీరపరిశ్రమలు	घर में किये जाने-वाले उद्योग	చేపట్టు	हाथ में लेना
		విన్నవించడం	सूचित करना
కళాకారులు	कलाकार	ప్రోత్సాహం	प्रोत्साहन
వెన్నుతట్టు	शाबाशी	ఉత్తర్వులు	आशा, अनुमति
జారీచేయు	पास करना, सहमति देना	స్థిరమైన	कायम, स्थिर
		బీద	ग़रीब
చేతికళలు	हाथों से बना हुआ	పనివారు	मज़दूर
పోషణ	पोषण	పెద్దసంఖ్య	बड़ी संख्या
హస్తకళలు	हाथों से बना हुआ	నైపుణ్యం	निपुणता
వ్యవస్థీకరించు	व्यवस्था करना	ఎగుమతి,	आयात
ప్రధానపాత్ర	प्रधान,प्रमुख पात्र	దిగుమతులు	निर्यात
వహించు	सँभालना, ढोना	అతిశయోక్తి	अतिशयोक्ति
తోడ్పడు	मदद करना	బీదరికం	ग़रीबी
మగ్గిపోవడం	सड़जाना, सड़ना	పరిపాలన	राज करना
సందర్భం	संदर्भ	ఇస్తున్నాను	दे रही हूँ

అభ్యాసం

I. పాఠం ఆధారంగా క్రింది ప్రశ్నలకు సరైన సమాధానాలు రాయండి.

1. శ్రీ బొమ్మయ్యగారు ఏం ప్రారంభించారు?
2. దేశం ఎలా అభివృద్ధి చెందుతుంది?
3. గ్రామ స్వరాజ్యమే దేశ స్వరాజ్యం అని ఎవరు అన్నారు?
4. బీద చేతి కళల పనివారి కోసం ప్రభుత్వం ఏం ఏర్పాటు చేసింది.
5. పాకయ్యగారు ఏమని హామీ ఇచ్చారు?

II. `క' వర్గంలోని పదాలకు `ఖ' వర్గంలోని పదాలలో సరైన వాటితో జతపరచండి.

`క'	`ఖ'
సంఘ	బొమ్మలు
సభా	కళలు
కొయ్య	సోదరీమణులు
హస్త	సదులు
సోదర	సేవకులు

III. క్రింది వాక్యాలను తెలుగులోకి అనువదించండి.

1. जो लड़का वहाँ खेल रहा है, वह (लड़का) मेरा भाई है।
2. जो लड़की हँस रही है, वह (लड़की) मेरी साली है।
3. जो गाड़ी चल रही है, वह (गाड़ी) रुक गई।

4. जो गीत वह गा रही है, वह (गीत) त्यागराज का है।
5. जो पुस्तक मुझे चाहिए, वह (पुस्तक) नहीं मिलती है।
6. जिस गाड़ी पर तुम चढ़ रहे हो, वह गाड़ी ठीक नहीं चलेगी।
7. जो बात गुरुजी कह रहे है, वह बात मैं सुन रहा हूँ।
8. जो पाठ तुम पढ़ रहे हो, वह पाठ आसान है।
9. हम जो गेहूँ खा रहे है, वह गेहूँ अमेरिका से आया है।
10. जिस प्रकार मैं पढ़ रहा हूँ, तुम उस प्रकार नहीं पढ़ रहे हो।

IV. క్రింది పదాలను ఉపయోగించి మీ సొంత వాక్యాలు తయారు చేయండి.

సలహాలు	సౌకర్యాలు	జరిగింది	సవాలక్ష	చర్చించాం
ఒప్పందం	కావాలి	శుభదినం	పెద్దలు	కలలు
మనవి	విన్నవించు	వెన్నుతట్టు	తెలుసు	ఉత్పత్తులు

20. అధికార ఉత్తరం

జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం
కల్పిత జిల్లా

సం.క.వి. /121/2000 సెప్టెంబరు *23, 2000*

కమీషనరు
పాఠశాల విద్యాశాఖ
ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం
హైదరాబాదు

అయ్యా!

విషయం: విస్తృత సమాచారం-క్లర్కుల మధ్య వివాదం - వార్తా పత్రికలోని వార్త - సమాచారం అందించడమైనది.

నిర్దేశం: *మీ లేఖ సం.ఆం. వి/236/2000 తేదీ 17-9-2000*

పైన పేర్కొనబడిన మీ లేఖ ద్వారా "వీధి కెక్కిన విద్యా శాఖ" అనే శీర్షికతో మా కార్యాలయంలోని ఇద్దరు క్లర్కుల మధ్య

తగాదాను గురించి `కల్పిత వార్తా పత్రిక' లో వచ్చిన వార్త పై పూర్తి, వివరమైన సమాచారం పంపించవలసిందిగా కోరారు. ఈ కింది వాస్తవాలను మీ ముందు ఉంచడమైనది.

1. పైన పేర్కొనబడిన వార్తా పత్రికలో వచ్చిన పై వార్త పూర్తిగా నిరాధారమైనది. ఈ మధ్య పత్రికలు ముఖ్యంగా `కల్పిత వార్తా పత్రిక' వాస్తవాన్ని గోరంతలు కొండంతలుగా చేసి చౌకబారు ఆకర్షణ కోసం పై శీర్షికలాంటి శీర్షికలు పెట్టడం జరుగుతున్నది. పై వార్త కూడా ఈ కోవకు చెందినదే. పత్రిక ప్రకటించిన పేర్లు గల క్లర్కులు ఎవరూ ఈ కార్యాలయంలో పనిచేయడం లేదు. మరి అటువంటి వార్త ఆ పత్రికలో ఎలా వచ్చిందో అనూహ్యం. ఇలా విద్యా శాఖ ప్రతిష్టకు భంగం కలిగేలా ప్రవర్తించినందుకు సంబంధిత పత్రికపై ఎందుకు చర్య తీసుకో కూడదో కోరుతూ ఆ పత్రిక వారికి ఒక నోటీసు పంపించడం జరిగింది. సం.క.వి./23/2000 తేది 13.9.2000 గల ఆ నోటీసు కాపీని ఈ లేఖతో పాటు జతపరచడమైనది.

2. ఈ కార్యాలయ నోటీసుకు ప్రతిస్పందించి సదరు పత్రిక వారు ఈ రోజే తమ పత్రికలోని మొదటి పేజీలో తమ విలేఖరి పొరపాటు చేయడం కారణంగా ఆ వార్త ప్రచురించ బడిందని తెలియజేస్తూ క్షమించవలసిందిగా కోరుతున్నాం అని ప్రకటించారు. వార్త కాపీని ఈ పత్రంతో జతపరచడమైనది.

3. మీరు కోరితే అవసరమైన మిగతా వివరాలు మరొక లేఖ ద్వారా తెలియజేయగలను.

తమ విధేయుడు
సం// చిన్మయం
విద్యాశాఖాధికారి
కల్పితపురం

శబ్దార్థం

జిల్లా	जिला	విద్యాశాఖాధికారి	शिक्षणाधिकारी
కార్యాలయం	कार्यालय, दफ़्तर	విద్యాశాఖ	शिक्षण विभाग
వీధికెక్కిన	निम्नस्तर पर आना	విస్తృత సమాచారం	विस्तृत समाचार
వాస్తవాలు	वास्तविकता	శీర్షిక	शीर्षक
గోరంతలు	नख के बराबर	నిరాధారమైన	निराधार
చౌకబారు	सस्ता, निकम्मा	కొండంతలు	तिल का ताड़ बनाना अतिशयोक्ति करना
ఆకర్షణ	आकर्षण		
కోవకు	एक दल	అనూహ్యం	अचानक
ప్రతిష్ఠ	प्रतिष्ठा	భంగం	भंग होना
ప్రవర్తించు	बर्ताव, कार्यवाही	సంబంధిత	संबंधी
చర్య	दिनचर्या, आचरण	జతపరుచు	जोड़ना

ప్రతిస్పందించు	उसके उत्तर में	సదరు	वही उक्ति
		ప్రచురించు	प्रकाशित करना
క్షమించు	माफ़ कीजिए	కోరుతున్న	चाहना, अभि-लाषा करना
ప్రకటించు	प्रकट करना		
వివరాలు	विवरण	లేఖ	पत्र
విధేయుడు	विश्वास पात्र, वफ़ादार, विश्वासनीय		

అభ్యాసం

I. పాఠం ఆధారంగా క్రింది ప్రశ్నలకు సరైన సమాధానాలు రాయండి.

1. విద్యాశాఖ కార్యాలయంపై కల్పిత వార్తా పత్రికలో వచ్చిన వార్తా ఏమిటి?
2. వార్తా పత్రికపై విద్యాశాఖ కార్యాలయం తమపై అధికారికి ఏమని తెలిపింది?
3. పత్రికలో వచ్చిన వార్త ఎందుకు నిరాధారమైనది?
4. విద్యాశాఖ పత్రికకు ఏమని నోటీసు పంపించింది?
5. అందుకు సమాధానంగా పత్రిక ఏమని ప్రకటించింది?

II. `క' వర్గంలోని పదాలకు `ఖ' వర్గంలోని పదాలలో సరైన వాటితో జతపరచండి.

`క'	`ఖ'
గోరంతలు	దిగుమతులు
కల్పితవార్త	ఆకర్షణ

చౌకబారు	కొండంతలు
ఎగుమతులు	సమాచారం
విస్తృత	పత్రిక

III. క్రింది వాక్యాలను తెలుగులోకి అనువదించండి.

1. मुझे तुरंत घर जाना चाहिए था।
2. मुझे वहाँ जाना चाहिए था।
3. अच्छा काम करने में देर नहीं करनी चाहिए थी।
4. इस शहर में बहुत से स्थलों को मुझे देखना चाहिए था।
5. बाज़ार में अच्छी चीज़ों को मुझे ख़रीदना चाहिए था।
6. मुझे उस बेकार सिनेमा को नहीं देखना चाहिए था।
7. मैं ऐसी बातें नहीं कह रहा हूँ जिन्हें सुनना नहीं चाहिए।
8. मुझे व्यापार नहीं करना चाहिए था।
9. इसे मुक़द्दमे में आप को ही बहस करनी चाहिए थी।
10. उपकार करने वाले को कभी भूलना नहीं चाहिए।

IV. మీకు గుర్తున్న ఒక సమాచారంపై కింది అధికారిని వివరణ కోరుతూ ఒక లేఖ (ఉత్తరం) రాయండి.

21. పత్రిక ఉత్తరం

సంపాదకులు,

కల్పిత వార్తా పత్రిక,

దినపత్రిక

కల్పితపురం

ఆర్యా!

తేది 28.9.2000 నాటి కల్పిత వార్తా పత్రికలో "వాళ్ళను కూడా పలకరించండి" అనే పేరుతో గ్రామీణులకు వైద్య సౌకర్యాలను గురించి మీరు ప్రచురించిన సంపాదకీయ వ్యాసం ఎంతో సమయోచితంగానూ సార్థకంగానూ ఉన్నది. దేశంలోని అన్ని గ్రామాలకు వైద్య సదుపాయం కలిగించే వరకూ మనం ఏ రంగంలో ప్రగతి సాధించినా అది నిరర్థకమే అన్న మీ వాక్యంతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను.

వైద్య విద్య చదువు కొనేటప్పుడు ప్రతి యువకుడూ తాను గ్రామాలకు వెళ్ళి పని చేసి గ్రామాలను ఆరోగ్యవంతంగా చేయాలని కలలుగంటున్నా తీరా చదువు పూర్తయ్యి పట్టభద్రులయ్యే సరికి అదే యువకుడిని పట్టణాలు, నగరాలూ ఆకర్షించి వేస్తున్నాయి. కొందరు పట్టభద్రులు తమ చదువు పూర్తయిన కొత్తల్లో ఉత్సాహంతో గ్రామాలకు వెళ్ళినా అక్కడ

పిల్లల చదువులకూ వాటికీ గొప్ప అవకాశాలు కనిపించకపోయే సరికి పట్టణాలకు తిరిగి వచ్చేస్తున్నారు. గ్రామాలలో మిగతా సౌకర్యాలు లభించక పోవడానికి కారణం కూడా ఉపాధ్యాయులు మొదలైన విద్యావంతులు గ్రామాలకు వెళ్ళక పోవడమే కదా! 'పెళ్ళి కుదిరితేనే కాని పిచ్చి కుదరదు, పిచ్చి కుదిరితే కాని పెళ్ళి కుదరదు' అన్నట్లుగా, సౌకర్యాలు కల్పించే వాళ్ళు గ్రామాలకు వెళ్ళేవరకూ గ్రామాలు వికసించవు. గ్రామాలు వికసించే వరకు అక్కడికి వెళ్ళము అని సౌకర్యాలు కల్పించగల వాళ్ళు మొరాయిస్తున్నారు.

ఈ విషవలయాన్ని ఎక్కడో ఒక చోట తెంచి వేయాలి. అంతవరకూ మన గ్రామాలకు వైద్య సౌకర్యాలు అందడం జరగదు. గ్రామాలు తమ అంతట తాము బాగు పడలేవు కదా! అందువల్ల వైద్య పట్టభద్రులే తమ వైపు నుంచీ చొరవ చూపించాలి.

లేకపోతే పరిస్థితి ఇట్లాగే కొనసాగుతూ ఉంటుంది. అంటే ఎవరో ఒకళ్ళు సొంత లాభం కొంత మానుకుని నడుం కట్టనంత వరకు ఇక మన గ్రామాలకు డాక్టర్లూ, మందులూ దొరకడం కలలో మాట.

ఈ మధ్య ప్రభుత్వం, ప్రభుత్వ వైద్యుడిగా పట్టణంలో చేసేలోగా ప్రతి వైద్య పుట్టి భద్రుడూ గ్రామాల్లో కనీసం రెండు మూడేళ్ళు పని చేసి ఉండాలి అనే నియమంతో చట్టం చేయాలని ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ విషయంలో ఏదో ఒక నిర్ణయం

తీసుకునే ముందు అన్ని సంబంధిత వర్గాలను సంప్రదించడం సమంజసం. సమయం మించిపోయే లోగా ఏదో ఒక మంచి నిర్ణయం తీసుకోవాలి. త్వరలోనే పల్లెటూరి ఆసుపత్రులలో చైతన్యం వెల్లి విరుస్తుందని ఆశిద్దాం.

మీ,

భావకుమార్,

ఆదర్శనగర్,

నిజామాబాద్.

శబ్దార్థం

సంపాదకులు	संपादक	దినపత్రిక	दैनिक समाचार पत्र
పలకరించండి	बातचीत करना		
గ్రామీణులు	ग्रामीण	సమయోచితం	समय के अनुसार
సార్థకం	सार्थक	ప్రగతి	प्रगति, उन्नति
నిరర్థకము	निरर्थक	ఏకీభవించు	मिल जुलकर
కలలుగంటు	सपने देखना	పట్టభద్రులు	पदवी
వికసించవు	विकसित नहीं होना	మొరాయిస్తు	मुझे नहीं चाहिए
చొరవ	परिचय	సొంతలాభం	खुद का लाभ, भला
నడుంకట్టు	जबाबदारी उठाकर काम करना	నియమం	नियम

సంబంధిత	संबंधित	పల్లెటూరు	गाँव, देहात
వెల్లివిరియు	उभड़ना, फैलना, छितरना	ఆశిద్దాం	हम आशा करते हैं।

అభ్యాసం

I. పాఠం ఆధారంగా క్రింది ప్రశ్నలకు సరైన సమాధానాలు వ్రాయండి.

1. వైద్య విద్య చదువుకునే యువకుడు ఏమని కలలుగంటాడు?
2. వైద్య విద్య పట్ల భద్రులను ఆకర్షించేవి ఏమిటి?
3. చదువుకొన్న యువకులు ఎందుకు పల్లెల నుంచి పట్టణాలకు తిరిగి వస్తున్నారు?
4. గ్రామాలు ఎలా అభివృద్ధి చెందుతాయి?
5. ప్రభుత్వం ఏమని ఆలోచిస్తున్నది?

II. ఉదాహరణలో చూపిన విధంగా క్రింది పదాలకు సరైన పదాలను జత చేర్చండి.

ఉదా: సంపాదకీయం -- వ్యాసం.

1. ప్రభుత్వం --
2. మందు --
3. రక్త --

4. లంఖణం —

5. వైద్య —

III. క్రింది పేరాను తెలుగులోకి అనువదించండి.

हर व्यक्ति पर संदेह का धुन कभी कभी सवार हो जाता है। छोटी छोटी बातों को लेकर वह परेशान रहता है। उसे दिमागी परेशानी भी काफ़ी होती है। पर संदेह ने अगर उसके मन में घर कर लिया हो तो निकलना मुश्किल है। उसे ठंडे दिमाग से सोच समझकर संदेह को मन से निकाल देना चाहिए या किसी से इस बात पर सलाह लेनी चाहिए।

IV. ఏదైనా విషయంపై పత్రికా సంపాదకునికి ఒక లేఖ రాయండి.

22. పుస్తకాల ఆర్డరు (ఉత్తరం)

మేనేజరు గారికి, లక్నో

ఊహా ప్రచురణలు, తేది: 1.10.2000

హైదరాబాదు.

అయ్యా!

నేను తేది 20-4-2000 రోజున హైదరాబాదులోని మీ కార్యాలయానికి వచ్చినప్పుడు ఈ కింది పుస్తకాల కోసం ఆర్డరు చేశాను.

1. కథా భారతి తెలుగు కథానికలు ఒక కాపీ.
2. సాహితీ సుగతుని స్వాగతం ఒక కాపీ.
3. తెలుగు కథా రచయితలు ఒక కాపీ.
4. అగ్ని గర్భ కవితా సంహిత ఒక కాపీ.
5. హిందీ మాతృ భాషగాగల విద్యార్థులకు ద్వితీయ భాషగా తెలుగు బోధన - సమస్యల విశ్లేషణ ఒక కాపీ.

మీరు వెనువెంట ఆ పుస్తకాలను నా చిరునామాకు పంపారని తెలిసింది. మీ చురుకైన ప్రతిస్పందనకు నా అభినందనలు. కాని ఆ పుస్తకాల పాకెట్టు నేను ఊరికి వెళ్ళి

ఉండగా ఇక్కడికి చేరడం వల్ల ఆ పుస్తకాలు మీకు తిరిగి వచ్చేసినాయట. నేను ఇక్కడికి వచ్చాక తెలిసింది. ఇబ్బంది కలిగించినందుకు విచారిస్తున్నాను.

ఇప్పుడు నేను పై పుస్తకాలకు నా ఆర్డరును మళ్ళీ చేస్తున్నాను. వెనుకటి తపాలా ఖర్చులతో సహా బిల్లు వేసి వి.పి.పి ద్వారా పంపగలరు. పుస్తకాలు చేరిన వెంటనే ఆ మొత్తమును కట్టి పార్సెల్‌ను విడిపించుకోగలను. నమస్కారములతో,

ఇట్లు,
రమేశ్ యాదవ్

చిరునామా:
రమేశ్ యాదవ్
2/144 A మదన మోహన్
లక్నో ఉత్తర ప్రదేశ్.

శబ్దార్థం

ఊహ	तर्क, अनुमान	ప్రచురణ	प्रकाशन
అభినందనలు	अभिनंदन	తపాలా ఖర్చులు	डाकखर्च
మొత్తము	पूरा, भरा हुआ	విడిపించు	छुड़ाना
వెనువెంట	तुरंत, जल्दी		

అభ్యాసం

I. పాఠం ఆధారంగా క్రింది ప్రశ్నలకు సరైన సమాధానాలు రాయండి.

1. రమేశ్ యాదవ్ ఏఏ పుస్తకాలు పంపమని రాశాడు?

2. పుస్తకాల పాకెట్టు రమేశ్‌కు ఎందుకు చేరలేదు?
3. ఊహా ప్రచురణల వారికి రమేశ్ మరల ఏమని ఉత్తరం రాశాడు?
4. పుస్తకాలను వెంటనే పంపినందుకు రమేశ్ ఏమన్నాడు?
5. మొదటిసారి పుస్తకాల పాకెట్టు తీసుకోనందుకు రమేశ్ ఏమన్నాడు?

II. క్రింది పదాలను ఉపయోగించి వాక్యాలు రాయండి.

ఆర్డరు	పాకెట్టు	తపాలా	ఖర్చులు
బిల్లు	వి.పి.పి.	ద్వారా	మొత్తము
పార్సెల్	విడిపించు	కార్యాలయం	చిరునామా

III. క్రింది పేరాను తెలుగులోకి అనువదించండి.

व्यापार करने के लिए दिमाग, कड़ी मेहनत, ईमानदारी आदि की ज़रूरत होती है। साथ साथ भगवान की भी कृपा होनी चाहिए। व्यापार के साथ साथ मुनाफ़ा-नुकसान तो चलता ही रहता है। कठिन समय पर धैर्य से काम लेने से आदमी हर मुसीबत का सामना कर सकता है। घबराहट या धीरज खो देने से उसे और तकलीफ़ें उठानी पड़ती हैं। व्यापार में कभी कभी राजा रंक बन जाता है और भिखारी अमीर। कठिन समय पर सूझ बूझ ही उसे बचा सकती है।

IV. ప్రశ్న II లో ఇచ్చిన పదాల సహాయంతో ఏదైనా వస్తువు(ల) కోసం మీ సొంత వాక్యాలతో ఒక లేఖ రాయండి.

23. సంపాదకీయం

శుక్రవారం	కల్పిత వార్తాపత్రిక	29 సెప్టెంబరు, 2000

కల్పిత వార్తా పత్రిక

సంపుటి: 1*సంచిక:1* మైసూరు, బుధవారం 29 సెప్టెంబరు 2000

అక్షర పాత్ర కావాలి

మనకు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచీ ఇప్పటి దాకా మనం తరచూ, భారతదేశం సంపన్నదేశం. కాని భారతీయులు పేదవాళ్ళు లాంటి వాక్యాలను వల్లె వేస్తూనే ఉన్నాం. మనదేశపు పరిస్థితి "అంగట్లో అన్నీ ఉన్నాయి. అల్లుడి నోట్లో శని ఉన్నది." అన్న సామెతలా ఉన్నది అని కూడా మనం ఎప్పుడూ అంటూ ఉంటాం. ఇలాంటి మాటలు అంటున్నప్పుడంతా మనం అన్ని ఉన్నాయి అన్న తృప్తి వైపుకు జరిగిపోయి 'శని ఉన్నది' అన్నది అన్న వాస్తవం నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నామేమో? మనకు సమృద్ధిగా

శబ్దార్థం

సంపన్నదేశం	समृद्ध देश	వల్లెవేయు	ज़बानी, कंठस्थ करना
అంగట్లో	दुकान में	శని	शनि
సామెత	कहावतें	ఒరిగిపోయు	फिसलकर गिरना
తగ్గించుకొను	कम करना	సమృద్ధి	समृद्धि, संपन्नता
వసతులు	सुविधाएँ	సద్వినియోగం	अच्छे काम में लगाना
సారాంశం	सारांश, सार		(सदुपयोग करना)
జనాభా	जनसंख्या,	సమస్య	समस्याएँ
	आबादी	జనం	जनता, लोग
అధికాంశులు	अधिकांश	నిరక్షరకుక్షులు	निरक्षर लोग
అమాయకులు	भोले भाले	అక్షరాల	अक्षरशः, पूरी तरह से
అంచెలుగా	क्रम, सिलसिला		(सत्य)
యుగం	युग	దూసుకుపోవు	तेज गति से जाना
భుజాలు	भुजाएँ	ఎగరవేయు	उड़ाना, लहराना
తీరిక	फ़ुर्सत, खाली	సాక్షరాస్యత	साक्षरता
	समय	దినోత్సవం	दिनोत्सव, दिन का
కర్తవ్యం	कर्तव्य		त्योहार

అభ్యాసం

I. పాఠం ఆధారంగా క్రింది ప్రశ్నలకు సరైన సమాధానాలు రాయండి

1.మనకు స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచీ ఏం వల్లె వేస్తున్నాం?

2. ఎవరు ఎన్ని మాట్లాడినప్పటికీ చివరికి అందరూ ఎక్కడికి చేరుకోవడం జరుగుతోంది?

3. ప్రజలు, జనం లాంటి మాటలు వినగానే మనకు గుర్తుకు వచ్చేది ఏమిటి?

4. అత్యంత మౌలిక సమస్య ఏమిటి?

5. చదువుకున్న మనందరి కర్తవ్యం ఏమిటి?

II. 'క' వర్గంలోని పదాలకు 'ఖ' వర్గంలోని పదాలలో సరైన వాటితో జత పరచండి.

సామెత	दिन का उत्सव
కర్తవ్యం	युग
జనం	कहावतें
యుగం	जनता
దినోత్సవం	कर्तव्य

III. క్రింది పేరాలను తెలుగులోకి అనువదించండి.

कावेरी नदी कर्नाटक और तमिलनाडु राज्यों से होकर बहती है। यह कोडगू जिले के ब्रह्मगिरि पहाड़ से निकलती है। यह स्थान तलकावेरी नाम से प्रसिद्ध है। यह कोडगू से बहती हुई घने जंगलों, गावों और शहरों को पार करती है। अन्त में यह तमिलनाडु के तंजाऊर जिले के कावेरी -पूम पट्टिनम के पास बंगाल की खाड़ी में गिरती है।

कावेरी नदी पर कई बाँध बाँधे गये हैं। इनमें कर्नाटक का कृष्णराजसागर और तमिलनाडु का मेट्टूर प्रसिद्ध है। लेकिन इस नदी का सबसे पहला बाँध तमिलनाडु के तिरुच्चि के पास कल्लणै है।

कावेरी नदी के किनारेवाले प्रदेशों में धान, गन्ना, केले, नारियल आदि उपजाये जाते हैं। इस नदी के पानी से ही कर्नाटक के मंड्या और तमिलनाडु के तंजाऊर में धान और गन्ने की पैदावार अधिक होती है।

कावेरी की कुछ उपनदियाँ भी हैं जिनमें कपिला, पालारू, पेन्नार आदि प्रमुख हैं। इस नदी पर 'शिवसमुद्रम' नामका जलप्रपात है। वहाँ से बिजली का उत्पादन किया जाता है। कावेरी नदी के तट पर अनेक प्राकृतिक सौंदर्य के स्थान हैं जिनमें 'रंगनतिट्टु' नामक 'पक्षी विहार' बहुत प्रसिद्ध है। इस नदी के किनारे कई तीर्थ स्थान भी हैं। उनमें श्रीरंगपट्टणम का आदिरंग, शिवसमुद्रम का मध्यरंग और श्रीरंगम का अंत्यरंग मुख्य हैं।

कावेरी के कृष्णराजसागर बाँध के एक ओर सुन्दर बगीचा बनाया गया है। यह 'वृंदावन' के नाम से जगत्प्रसिद्ध है। यह हमारे देश का एक प्रमुख दर्शनीय स्थान है।

कन्नड़ और तमिलभाषा के ही नहीं बल्कि देश की अन्य भाषाओं के अनेक कवियों ने भी कावेरी के गीत गाये हैं।

IV. 'శబ్ద కాలుష్యం - మన ఆరోగ్యంపై దాని ప్రభావం' అన్న విషయంపై ఒక వ్యాసం రాయండి.

చకుంటే అభాసుపాలు అవుతాం.

సామెతలకు దగ్గరగా ఉండేవే పలుకుబళ్ళు. ప్రతి భాషలోనూ కొన్ని మాటలనో మాటల గుంపునో ఒక విశేషమైన అర్థంలో వాడతారు. అటువంటి మాటలను పలుకుబళ్ళు అంటారు. పలుకుబళ్ళలోని ప్రతి పదానికి ఉన్న అర్థం ఉన్నట్లుగా తీసుకుంటే కుదరదు. ఉదాహరణకు `పొరపాటు చేశాడు' అనేఅర్థంలో "పప్పులో కాలువేశాడు" అంటారు.వాడదగని మాటలకు బదులుగా వేరే సభ్యమైన మాటలు వాడటం కూడా పలుకుబడిలో భాగమే.

ఒక వ్యక్తి చనిపోయాడు అనేందుకు `కాలం చేశాడు', `స్వర్గస్థులయ్యారు,' లాంటి మాటలు వాడటం, "మలవిసర్జనకు వెళ్ళాడు" అని చెప్పేందుకు "బయలుకి వెళ్ళాడు" అని చెప్పడం" మూత్ర విసర్జన చేయాలి" అని చెప్పేందుకు "కాళ్ళు కడుగుకోవాలి" అని చెప్పడం కూడా సభ్యత కోసం చేసే ప్రయోగాలే.

కొన్ని మాటలను మామూలు అర్థంలో కాక ఎగతాళి కోసం వ్యంగ్యం కోసం ఇంకో అర్థంలో వాడతారు. ఒకసారి "అసెంబ్లీలో పెద్దల గలభా" అన్న శీర్షిక పెట్టినందుకు ఒక తెలుగు పత్రిక యజమాని మీద అసెంబ్లీ సభ్యులంతా విరుచుకుపడ్డారు. "పెద్దలు" అనే మాటను ఎగువ సభ సభ్యులు అనే అర్థంలో వాడటం పరిపాటి. "పెద్దలు" అనే మాటను "వాడు బుద్ధిమంతుడు" అన్నట్లు ఎగ తాళిగా కూడా వాడతారు.

ఈ పలుకుబళ్ళు, ప్రయోగాలూ అన్నీ నుడికారంలో భాగం. ప్రతి భాషకీ దాని నుడికారం దానికి ఉంటుంది. అందువల్లనే ఒక భాషలో చెప్పిన విషయాన్ని మరొక భాషలో చెప్పేందుకు కష్టంగా ఉంటుంది. మనం మన మాతృభాషకాని భాషను తప్పులు లేకుండా మాట్లాడినప్పుడు కూడా ఆ భాష వాళ్ళు "మేం ఇలా అనం" అంటూ ఉంటారు. ఇది ఆ భాష నుడికారం వల్ల. నుడికారంలో భాష వ్యక్తిత్వం, మౌలికత, స్వీయముద్ర, ఆ భాషను వ్యవహరించేవాళ్ళ సంస్కృతి ఇమిడి ఉంటాయి, భాషను బాగా నేర్చుకోవడం అంటే నుడికారాన్ని కూడా నేర్చుకోవడమే.

సాధారణంగా మనమంతా చక్కని నుడికారపు సొంపులు నింపుకొన్న భాషనే వాడతాం. చక్కగానే మాట్లాడతాం.

శబ్దార్థం

కళ	कला	స్పష్టంగా	स्पष्ट रुपसे
బరువు	वजन, भार	రంగు	रंग
పొందిక	संगति, औचित्य,	రుచి	स्वाद, रुचि
	एकरूपता	వాసన	गंध, बू
సందర్భాన్ని	प्रसंग के अनुसार	ప్రత్యేకమైన	अलग
బట్టి		అర్థం	मतलब
సంయమం	संयम	పాటించాలి	पालन करना
విశేషణం	विशेषण	వాడుతారు	काम में लाना

చేదు	कड़ुवा	తీయని	मीठा
వ్యక్తిత్వం	व्यक्तित्व	ఇస్తుంది	देनेवाली
కంపుకొట్టు	दुर्गंध, बदबू	సందర్భశుద్ధి	संदर्भ की शुद्धि
గుర్తు	प्रतीक		करना
పాటించు	चलाना, (रीति	పలుకుబళ్ళు	बोली
	के अनुसार)	గుంపు	दल, समूह
పప్పు	दाल	సభ్యమైన	सभ्यता
స్వర్గస్థులు	स्वर्गीय	మలవిసర్జన	टट्टी करना
మూత్రవిసర్జన	पेशाव करना	ఎగతాళి	चिढ़ाना
వ్యంగం	व्यंग	అసెంబ్లీ	सभा
విరుచుకుపడు	अशुद्ध होना	పరిపాటి	रीति,प्रथा,रूढ़ि
సంస్కృతి	संस्कृति	మౌలికత	असली, मूल
స్వీయముద్ర	अंकन, निजी मुद्रा		रूप
	(अपना)	సొంపులు	सुंदरता,
నుడికారము	मुहावरा		सजावट
గమనించు	पहचानना		

అభ్యాసం

I. పాఠం ఆధారంగా క్రింది ప్రశ్నలకు సరైన సమాధానాలు రాయండి.

1. `చక్కగా మాట్లాడటం ఒక కళ' అంటే ఏమిటి?
2. `బరువు మాటలు' అనగా ఏమిటి?
3. మాటలను ఎలా ఉపయోగించాలి?

4. `పలుకు బళ్ళు' అంటే ఏమిటి?
5. ఎప్పుడు సందర్భ శుద్ధిని పాటించాలి?

II. `క' వర్గంలోని పదాలకు `ఖ' వర్గంలోని పదాలలో సరైన వాటితో జతపరచండి.

`క'	`ఖ'
కళ	रंग
శిల	संध्याराग
రంగు	सिंदूर
సింధూరం	कला
సంధ్యారాగం	शिला

III. క్రింది కథను తెలుగులోకి అనువదించండి.

एक अमीर किसान था। वह बड़ा मेहनती और समझदार था। उसने अपनी मेहनत से बहुत सा धन कमाया था। उसके तीन बेटे थे। तीनों की शादी भी हो गई थी। लेकिन सभी बेटे आलसी थे। किसान को हमेशा चिन्ता रहती थी कि मेरे मरने के बाद इस सम्पत्ति का क्या होगा? इसलिए इसके बारे में अभी से विचार करना चाहिए।

एक दिन किसान के मन में एक विचार आया। "क्यों न बहुओं की ही बुद्धि की परीक्षा लूँ? ये अच्छी निकलीं तो मेरी चिन्ता दूर हो जायगी।" उसने तीनों बहुओं को बुलाया। हर एक बहू के हाथ में दस-दस धान के दाने देकर कहा - "बेटियों ! इन दानों को तुम लोग ठीक से संभालकर रखना। दो साल के बाद जब मैं इन्हें माँगूंगा, तब

वापस देना।" तीनों बहुएँ 'अच्छा' कहकर चली गयी।

बड़ी बहू ने सोचा - "घर में तो धान का भंडार भरा हुआ है। ससुरजी जब इन्हें मांगेंगे तब वहीं से लाकर दे दूँगी। इसलिए इन दानों को हिफाजत से रखने की तकलीफ क्यों उठाऊँ?" ऐसा सोचकर उसने उन दानों को फेंक दिया।

दूसरी बहू अपने आप से बोली - "इन धान के दस दानों का क्या होगा ? कुछ भी समझ में नहीं आ रहा है। लेकिन बड़ों की बात हमें माननी चाहिए। इसलिए इन दानों को मैं हिफाजत से रखूँगी।"

तीसरी बहू ने सोचा - "ससुरजी के कहने का जरूर कुछ अर्थ होगा। इसलिए मुझे सोचकर काम करना चाहिए।" उसके बाद उसने नौकर भेजकर अपने भाई को बुलवाया। उसने भाई से कहा - "भैया देखो ये धान के दस दाने मेरे ससुरजी ने दिये हैं। दो साल बाद इन दानों को उन्हें वापस देना होगा। इसलिए तुम इन्हें लेते जाना और अपने खेत में किसी अलग स्थान पर बो देना। जितना धान पैदा होगा उसे फिर अगले साल बो देना। दो वर्ष के बाद माँगने पर पूरा धान भिजवा देना।"

दो साल बीत गये। किसान ने बहुओं को बुलाकर धान के बारे में पूछा। बड़ी बहू ने कहा - "मैं अभी भंडार से धान ले आती हूँ।" ससुर ने पूछा - "और मेरे दिये गये धान?" "अरे, वे तो मैंने फेंक दिये थे।" तब ससुर ने कहा - "मुझे भंडार का धान नहीं चाहिए। तुम जा सकती हो।"

दूसरी बहू से पूछने पर वह बोली - "वे दाने मैंने अपनी गहनों की पेटी में सुरक्षित रक्खे हैं। मैं अभी ले आऊँगी।"

अब तीसरी बहू की बारी थी। वह बोली - "मैं तो अभी नहीं दे